గోలకొండ పత్రిక చందా రేట్లు

సంవత్సరానికి	రు.	27-00
అర్ధ సంవత్సరానికి	,,	14-00
3 నెలలకు	,,	7-00
విడికాపీ	7	నయాపైసలు
ఆదివారం సంచిక	10	,,

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

స్థాపితము 1926 రిజిష్టర్ నెం. 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి. ఎం.ఏ

సంపుటి 16 సంచిక 294 * హైద్రాబాదు 9—11—1963 శనివారం * 4 పేజీలు 7 నయాపైసలు

101963

షేకబ్దుల్లా కేసు కోర్టులో తేలాల్సిందే

న్యూఢిల్లీ, నవంబర్ 8

షేకబ్దుల్లా కేసుపట్ల రాజకీయమైన నిర్ణయం తీసుకోనేదిలేదనీ ఆతనిపై గల అరోపణలు క్రిమినల్ కేసుకు చెందినవి కావున కోర్టు వారు తేల్చవలసినదేననీ న్యాయవిచారణలో జరిగే ఆలస్యమేదైనాఉంటే అబ్దుల్లా వర్గమే అందుకు కారణమనీ కాశ్మీర్ ప్రధాని సంసుద్దీన్ ఈ వేళ విలేఖరుల గోష్ఠిలో తెలిపారు. డిసెంబరాఖరులోగా కాశ్మీర్ మంత్రులు ఆస్తుల నివేదిక లందచేస్తారనీ ఈ నివేదికలు ప్రతియేటా అందజేయబడుతాయనీ కూడా అతడన్నాడు. పాకిస్థాన్ అసూయతోచేసే కవ్వింపులకు కాశ్మీర్ ప్రజలు లొదరబోరన్నారు.

దీక్ష దక్షతలతో వ్యవసాయప్రగతిసాధించాలని శ్రీనెహ్రూ



సమగ్ర పాల సరఫరా పథకం కింద ఇంగ్లండు నుండి తెప్పించబడిన పాల సీసాలను శుభ్రపరిచే యంత్రం ఇది. ఇది గంటలో 12 వేలసీసాలను శుభ్రం చేయగలదు. దీనిబరువు 19 టన్నులు.

పచ్చేయేడు 300 బస్సుల హెచ్చింపు

విజయవాడ, కడపనగరాల్లో పెద్ద వర్క్ షాపులు స్థాపించనున్నట్లు కూడా ఆర్.టి.సి. నిర్వహణాధికారి వెల్లడి

హైదరాబాదు, నవం 8

జాతీయం చేయబడిన బస్సురూట్లపై ఇప్పుడు 1900 నడుస్తున్నాయనీ వచ్చేయేడు ఈ సంఖ్య 2200 కు పెంచబడుతుందనీ విజయవాడలోను, కడపలోను పెద్దవర్క్ షాపులు ఏర్పాటవుతాయనీ రోడ్డు రవాణా సంస్థ నిర్వహణాధికారి శ్రీ వి.పి. రామారావు నేడు వెల్లడించారు.

రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ సిబ్బంది యూనియన్ తెలంగాణా శాఖ నాల్గవ వార్షికసర్వసభ్య సమావేశం ఈవేళ ప్రతాప్ గిట్టికోటిలో జరిగింది. ఈసమావేశంలో మాట్లాడుతూ శ్రీ వి.పి. రామారావు సిబ్బంది క్రమశిక్షణాత్మకంగా వ్యవహరించాలనీ సలహా ఇచ్చారు. ఇతరడివిజన్లలోకన్న తెలంగాణా డివిజన్ లో రవాణా సంస్థ లాభాలార్జిస్తున్నమాట నిజమే గానీ అవినీతికూడా ఎక్కువగాఉందనీ దీన్ని తొలగించుకోడానికి సిబ్బంది కృషి చేయాలనీ శ్రీవి. పి. రామారావు అన్నారు. సక్రమమైన డ్రయివింగ్ పద్ధతినిఅనుసరిస్తే డీజిల్ ఆయిల్ ఆదాద్వారా లక్షలాది రూపాయలుకలసిరాగలవని ఆయన సూచించారు.

సిబ్బంది యూనియన్ అధ్యక్షుడు మద్దుం మొహియుద్దీన్ మొదట్లో 25 లక్షలతో స్థాపించబడిన ఆర్. టి. సి. పెట్టుబడి ఇప్పుడు 5 కోట్లు అయిందని పేర్కొన్నారు. ఆర్.టి.సి. అధికారులు సిబ్బందితో సత్సంబంధాలు నిర్వహించటమేకాక వారిడిమాండ్లను ఆమోదిస్తూనే ఉన్నారనీ అయినాధరల పెరుగుదల దృష్ట్యా సిబ్బంది కరవు భృతి పెంపును కోరుతున్నారనీ తెలిపారు. హెచ్చించబడిన వాహనాల పన్ను, కేంద్ర ఎక్సయిజుపన్నుల వల్ల కిందటేడు 34 లక్షల లాభం పొందిన ఆర్. టి. సి. ఈ యేడాదికోటి రూపాయలలోటునుఎదుర్కొనవలసి రావడం శోచనీయమన్నారు శ్రీ ఎం. ఎల్. అంజయ్య ప్రధాన ఉపాధ్యక్షుడు. శ్రీ పి.ఎన్. అబ్రహాం తదితరులు కూడా మాట్లాడారు. శ్రీ ఆర్. పి. రంగారావు నివేదిక సమర్పించారు.

ఫ్రాన్సులో అణుబాంబుల ఉత్పత్తి

ప్యారిస్, నవంబరు 8

ఈ సంవత్సరము మధ్యకాలం నుండి ఫ్రాన్సు పెద్దపెట్టున అణు బాంబుల ఉత్పత్తి చేస్తున్నదని సైనిక దళాల మంత్రి పియరిమెస్మరు తెలిపారు.

సహకార దుకాణాల ద్వారా అధికధరల నిరోధం

కర్నూల్లో విజయవంతమైన దసరా ఉదంతం

కర్నూలు నవం 8

కర్నూలునగరంలో రోజుకు 6 వేల రూపాయల అమ్మకం సాగిస్తూ పది సహకార దుకాణాలు పనిచేస్తున్నాయి. వీటి కోసం రాష్ట్రప్రభుత్వం రెండు లక్షలు గ్రాంటునిచ్చింది. ఈ దుకాణాలు ఇటీవల అధికధరల నిరోధానికి విజయవంతముగా తోడ్పడిన ఉదంతం ఒకటి జిల్లా సహకార బ్యాంకు అధ్యక్షుడు శ్రీ పల్లె కేశవరావు తెలియజేశారు.

దసరానాడు స్థానిక వ్యాపారులు బెల్లం కిలో 3-25 లకు అమ్మడం మొదలు పెట్టారు. వెంటనే సహకార దుకాణాల తరఫున వందమైళ్ళ దూరంలో ఉన్న ఇందూపూర్ నుండి రెండు లారీల్లో బెల్లం తెప్పించి కిలో సరసరేటు రు. 1.25కు అమ్మగా నగరదుకాణాల్లోని అధికధర వెంటనే పడిపోయింది

ఉత్తుంగ హిమాలయాలయాలపై సైనికులకు వేడివేడి సాంబారు

న్యూఢిల్లీ, నవం 8

చైనా దురాక్రమణదారుల బారి నుంచి రక్షణ కల్పించే నిమిత్తం భారత దేశ ఉత్తర సరిహద్దులలో ఉత్తుంగ హిమాలయాలపై గస్తీ చర్యలు నిర్వహిస్తున్న మన సైనికుల భోజనంలో పులుసు, సాంబారు మరు తుణములో గడ్డకట్టుకొని పోతుండడంవల్ల పెద్ద ఇబ్బంది కలుగుతున్నది. ఈ సమస్యను పరిష్కరించడానికి రక్షణశాఖ శాస్త్రజ్ఞులు ఒక క్రొత్త సాధనము కనుగొన్నారు.

కాన్పూరులోని రక్షణశాఖ పరిశోధన ప్రయోగశాలలో (సామగ్రుల విభాగం) కడ్డకట్టిన ద్రవపదార్థాలను నిప్పు చెయ్యకుండానే వెచ్చపెట్టడానికి ఒక క్రొత్త సాధనంతయారుచేస్తున్నారు. ఈ పరికరం గొట్టంలాంటే తూటా ఆకారంలో ఉంటుంది. అందులో రెండు భాగాలు ఉంటాయి. పైనుండే ఫ్యూజు వెలిగిస్తే ఆవేడికి లోపలఉండే లోహపు ముక్కలు వెచ్చబడతాయి. ఆ వేడికి గడ్డకట్టిన సాంబారు కరిగి మరగడానికి చాలుతుంది. పై నుండే ఫ్యూజును మామూలు అగ్గిపుల్లతో గట్టి పెల్గించవచ్చును.

కరీంనగర్‌లో నూనె, బియ్యం మిల్లు స్థాపన

భవనానికి ఆర్థిక మంత్రిచే శంకుస్థాపన

కరీంనగర్, నవం 8

ఈమధ్య ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి కరీంనగర్‌కు తాలూకా కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ యొక్క బియ్యం మరియు నూనె మిల్లు భవనానికి శంకుస్థాపన చేయటకు వచ్చినప్పుడు ఈ సొసైటీ అధ్యక్షుడు తమ సంస్థ పదాన ఒక మెమొరాండాన్ని మరియు సన్మానపత్రాన్ని సమర్పించారు.

ఈమిల్లుకు నెలలో 1920 కిటల్ల బియ్యం పట్టడానికి ఏర్పాట్లు చేయబడుతున్నాయని ఈ మిల్లు నిర్వహణ కయ్యే నెలసరి ఖర్చు రు. 1408కాగా బియ్యం ఆడించడానికి తీసుకొనే చార్జీలు రు. 3729 ఉండగలవని ఆ విధంగా వడ్లు పట్టడంపై నెలకు రు. 2321 ఆదాయం ఉంటుందని ఇక నూనె తీయడంపై ఈ మిల్లు నెలకు రు. 486 రూపాయల సంపాదించగలదని తమ సన్మానపత్రంలో సొసైటి అధ్యక్షులు కృష్ణారెడ్డి తెలిపారు. తర్వాత సొసైటి అధ్యక్షులు తమ సొసైటి కార్యకలాపాల వివరించారు. 1962 లో ఈ సొసైటి చేపట్టిన ఇతర వ్యాపారాలపై రు. 12 వేల ఆదాయాన్ని సాధించగలదన్నారు.

కరీంనగర్‌లో నిర్మింపబడుతున్న గిడ్డంగికాక వెదిర, రామడుగు, తోట పల్లిలలో గోదాములు నిర్మింపబడుతున్నవి.

ఈ సొసైటి పంచదార హోల్ సేల్ డీలర్స్ లైసెన్సును పొందడంలోను ఎదుర్కొంటున్న చిక్కులు ఇప్పుడు ఈ సొసైటికి వ్యవసాయశాఖ డైరెక్టర్ ఇస్తున్న ఉక్కు, ఇనుము కోటా చాలకపోవడం, సిమెంట్ అవసరాలు ఎరువులు క్రిమిసంహారకాల సప్లయ్ హోల్ సేల్ డీలర్ షిప్ అవసరం గూర్చి మంత్రిగారికి అందచేయబడిన మెమొరాండంలో వీరు వివరించారు.

విద్యాసంస్థల్లో శాస్త్ర బోధనకు ప్రాధాన్యం

శాస్త్రీయపారిశ్రామిక పరిశోధనా వ్యవహారాల డైరెక్టర్ జనరల్ డా॥ హుస్సేన్ జహీర్ ఉద్బోధ

హైదరాబాద్, నవం 8

దేశంలోని విశ్వవిద్యాలయాల్లో ఫెలోషిప్పులు, ఫ్రీఫెసరుషిప్పులు, రీడరు షిప్పుల వ్యవస్థీకరణకుగాను శాస్త్రీయ పారిశ్రామిక పరిశోధన వ్యవహారాల మండలి పాలకవర్గం ధనసహాయమివ్వడానికి నిర్ణయించినట్లు డైరెక్టరు జనరల్ డా॥ ఎస్. హుస్సేన్ జహీర్ ప్రకటించారు.

ఇప్పటికే ఏటా 90 లక్షల రూపాయల్ని శాస్త్రీయ పారిశ్రామిక పరిశోధనల వ్యవహారాల మండలి యూనివర్సిటీలకిస్తున్నది. యూనివర్సిటీల్లో శాస్త్రీయ రంగమందు తగు కృషి సాగించడానికి నిధులు కల్పించాలనితాను యూనివర్సిటీ గ్రాంట్ల కమిషన్ అధ్యక్షుడు డా॥ కొఠారిని కోరానని బహుశా ఈ విషయం ఢిల్లీలో 10వ తేదీన మొదలయ్యే వైస్‌ఛాన్సలర్ల సమావేశంలో పరిశీలనకు రావచ్చునని డా॥ హుస్సేన్ జహీర్ తెలిపారు.

హైదరాబాద్‌లోని ప్రాంతీయ పరిశోధనాలయం 14వ స్థాపన దినోత్సవం సందర్భంగా ఈవేళ ఉస్మానియా ఉపాధ్యక్షుడు డా॥ డి.ఎస్. రెడ్డి ఆడిటోరియం ప్రారంభోత్సవ సభకు అధ్యక్షత వహించారు. ప్రారంభోత్సవము జరిపిన డా॥ జహీర్ ప్రసంగిస్తూ కళాశాలల్లో పాఠశాలల్లో శాస్త్రీయాంశాలను గట్టిప్రాతిపదికపై బోధించే ఏర్పాట్లు జరగాలనీ లేకుంటే దేశపారిశ్రామికీకరణకు ఎదురవుతున్న సాంకేతిక నిపుణుల కొరత తీరదనీ హెచ్చరించారు. ప్రథమశ్రేణి ఇంజినీర్లు, శాస్త్రజ్ఞులు దేశానికి ఎంతో అవసరమన్నారు. శాస్త్రజ్ఞులు తమవరకే పరిమితమైపోకుండా విశాల దృక్పథంతో వ్యవహరిస్తూ తమ పరిశోధనల ఫలితాలను దైనందిన జీవితంలో ప్రయోగించడానికి ఉత్సాహం కుతూహలంచూపాలని డా॥ జహీర్ సూచించారు.

డా॥ జి.ఎస్. రెడ్డి ఉస్మానియా యూనివర్సిటీకీ-ప్రాంతీయ పరిశోధనాలయానికీమధ్య సన్నిహిత బోధనాత్మక సహకారం అవసరమనీ అందుకై ఒక పథకం తయారు చేయాలనీ కోరారు.

పరిశోధనాలయంఇన్‌ఛార్జి డిప్యూటి డైరెక్టర్ డా॥జి.ఎస్. సిద్దూ ఈయేడు పరిశోధనాలయంలో మూడు ప్రాజెక్టులు రూపొందాయనీ వాటిని పరిశ్రమల వినియోగానికి ఇచ్చారనీ తెలిపారు.

లాభాలలో వాటా బోనసు

సాధనకు సింగరేణి బొగ్గుగని కార్మికులకృషి

కొత్తగూడెం, నవం 8

సింగరేణి కాలరీస్ మేనేజిమెంటు మరియు వర్కర్ల యూనియన్ మధ్య రాజీని సాధించడానికి జరిగిన ప్రయత్నాలు విఫలమయినాయి.

కార్మికుల డిమాండ్లపై సెంట్రల్ కాన్సిలియేషన్ ఆఫీసరు రాజీ సంప్రదింపులకు సారథ్యం వహించారు.

పారిశ్రామిక వివాదాల చట్టం 12 వ సెక్షన్‌ను అనుసరించి లాభాలలో భాగం పంచుకునే బోనసు కావాలని వర్కర్లు డిమాండ్ చేస్తున్నారు.

వర్కర్లకు బొగ్గుగనుల ప్రావిడెంటు ఫండు మరియు బోనసు చట్టం వర్తిస్తున్నదని 1961 పనివారలకు రు. 86 లక్షలు బోనసుగా చెల్లింపబడిందని మేనేజిమెంటు వారు వాదించారు.

కార్మికుల యూనియన్ తమకు బోనస్ చెల్లించిన విమ్మట గూడా తేలిన నికర లాభం రు. 56.47 లక్షలని అందు గూడా తమకు వాటారావాలని వాదించారు,

కేంద్రప్రభుత్వం ఏర్పరచిన బోనస్ కమిషన్ ఇంకా విచారణ జరుపుతున్నదని కావున ఈలోగా ఏమీ చేయడం సరికాదని గూడా మేనేజిమెంటువారు మరొక వాదాన్ని లేవదీశారు. బొగ్గుగని కార్మికుల వేతనాల నిర్ణాయకబోర్డు కార్మికుల వేతనాల గూర్చి పరిశీలిస్తున్నదని అందు లాభాలలో పాలు పంచుకునే బోనస్ విషయం గూడా పరిశీలనకు వస్తుందని మేనేజిమెంటు వారన్నారు. ఈ రాజీ సంప్రదింపులలో అంగీకారం కుదరనందున ఈ అంశము చీఫ్ లేబర్ కమిషనరుకు నివేదించబడినది, భారత ప్రభుత్వ నిర్ణయంపై ఎదురు చూడబడుతున్నది.

శ్రీ సావర్కర్‌కు సతీ వియోగం

బొంబాయి, నవంబరు 8

హిందూమహాసభ మాజీ అధ్యక్షులు శ్రీ వి. డి. సావర్కర్ సతీమణి యమునాబాయి సావర్కర్ నేటి ఉదయం దివంగతులయినారు. వీరి వయస్సు 76 సంవత్సరాలు.

ఇండియాకు రు. 84.5 మిలియన్ల అప్పు

దిహేగ్, నవం 8

పోలెండుయొక్క నేషనల్ ఇన్‌వెస్టుమెంట్ బ్యాంకునుండి భారత దేశానికి రూ 84.5 మిలియన్ల మేరకు ఋణం లభించగలదు. ఈసందర్భంగా భారత ప్రభుత్వం మరియు పై బ్యాంకు ఒక ఒప్పందానికి దిగినవి.

జగ్గయ్యపేటలో టపాకులు పేలి 10 మంది మృతి

జగ్గయ్యపేట, నవంబరు 8

కృష్ణాజిల్లా జగ్గయ్యపేటలో మొన్న దీపావళి మందుసామగ్రి పేలి 10 మంది చనిపోయారు; మరి ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు.

ఒక లారీ డ్రయివరు ఇంటఈప్రమాదం జరిగింది; చనిపోయినవారిలో 5 గురు స్త్రీలు, ముగ్గురు పిల్లలూ ఉన్నారు. ఈటపాకుల పేలుడుకు రెండు ఇళ్లు ఎగిరిపోయినట్లు కూడా తెలుస్తున్నది తీవ్రంగా గాయపడిన నల్గురిని అసుపత్రికి చేర్చగా అక్కడ వారిలో ఇద్దరు చనిపోయారు.

పోలీసు దర్యాప్తు సాగుతున్నది.

హైదరాబాద్, నవం 8

ఆంధ్రప్రదేశ్ పబ్లికుసర్వీస్ కమిషన్ సభ్యులు వై. విచ్చిరెడ్డి (58 సంవత్సరాలు) నేటిఉదయం ఉస్మానియా ఆస్పత్రిలో మరణించారు. గత రాత్రి వీరు గుండెజబ్బుతో ఈ ఆస్పత్రిలో చికిత్సకై చేర్చబడినారు.

జాతీయాభివృద్ధిమండలి సమావేశంలో ముఖ్యమంత్రులకుఆదేశం

న్యూఢిల్లీ, నవంబరు 8

దేశప్రగతికి అన్ని విధాలా పునాది వంటిదీ కీలకప్రధానాధారమూ అయిన వ్యవసాయం పట్ల ఇదేదో ఎప్పుడూ ఉండేదేలే అనే ధోరణి కాకుండా ప్రత్యేకశ్రద్ధాసక్తులు దీక్షాదక్షతలు చూపి మందకొడిగా సాగుతున్న వ్యవసాయకోత్పత్తి ప్రగతిని పటిష్టంగన లన్నీ తొలగించి వేగవంతం కావించాల్సిందిగా రాష్ట్రాల ముఖ్యమంత్రులను నేడు ప్రధాని శ్రీ నెహ్రూ ఆదేశించారు. జాతీయాభివృద్ధి మండలి ద్విదిన సమావేశం ఈ వేళ ఇక్కడ ప్రారంభమైంది.

వ్యవసాయప్రగతి సాధనకై కేంద్రములో వ్యవసాయోత్పత్తి వ్యవహారాల మండలిని ఒకదాన్ని ఏర్పాటు చేయాలని కేంద్ర ఆహార వ్యవసాయ శాఖల మంత్రి సర్దార్ స్వర్ణ సింగ్ కోరారు. ఈ మండలికి సర్దార్ స్వర్ణ సింగ్ అధ్యక్షుగా కేంద్రమంత్రి డా॥ రాంసుభాగ్‌సింగ్, ఇరిగేషన్, సమాజాభివృద్ధిశాఖల మంత్రులు, ప్లానింగ్ మంత్రి భగత్, ప్లానింగ్ కమిషన్ సభ్యుడు శ్రీమన్నారాయణ సభ్యులుగా ఉండాలని స్వర్ణసింగ్ సూచించారు. ఈ ప్రతిపాదనను జాతీయాభివృద్ధి మండలి రేపటి సమావేశంలో ఆమోదించగలదని తెలుస్తున్నది.

ఆయారాష్ట్రాల వ్యవసాయిక సమస్యల సంపూర్ణ పరిశీలనకై తాను ప్రాంతీయవ్యవసాయిక సమావేశాలు ఒక నెలరోజుల్లో ప్రారంభించ నున్నట్లు కూడా స్వర్ణసింగ్ తెలిపారు. వచ్చే బడ్జెట్లను వ్యావసాయికప్రాధాన్యాన్నిదృష్టిలో ఉంచుకొని తయారు చేయాలిందిగా ఆయన ముఖ్యమంత్రుల్ని కోరారు.

ప్రణాళికా పథకాల నిర్వహణకు కేంద్రంనుండిఇతోధికార్థికసహాయాన్ని ముఖ్యమంత్రులందరూ నేటి అభివృద్ధి మండలి సమావేశంలో అభ్యర్థించారు. పరిశ్రమలకు ముడిపదార్థాలసరఫరాను కూడా వారు కోరారు.

భూసంస్కరణల అంశం చర్చకు రాగా ముఖ్యమంత్రులు తమ సాయశక్తులా కృషి చేశామన్నారు గాని ప్రధాని శ్రీ నెహ్రూ మాత్రం ఆ కార్యక్రమం అనుకున్న మేరకు అమలు కాలేదన్న అభిప్రాయం వెల్లడించారు. రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ సుఖాడియా తమ రాష్ట్రంలో ఇంకా 80 శాతం భూమి భూస్వాముల ఆధీనములోనే ఉన్నదంటూ మూడో ప్రణాళికాంతానికి భూసంస్కరణల లక్ష్యము సాధించగలమని ఆశాభావం తెలియజేశారు.

ప్లానింగ్ కమిషన్ తాత్కాలిక ఉపాధ్యక్షుడు శ్రీ సి. ఎం. త్రివేదీ ప్రణాళిక విభిన్న రంగాల అమలులో ఉన్న లోపాలనుగురించిసమీక్షించారు.

ప్రధానమైన నీటిసాగు ప్రాజెక్టులు విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులను కేంద్రమే నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప కోరారు. మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టుల ఖర్చు పరిమితిని 10 లక్షల నుండి 20 లక్షలకు పెంచాలని శ్రీసంజీవరెడ్డిసూచించగా నాల్గో ప్రణాళికలో 15 లక్షలకు పెంచుతున్నట్లు శ్రీమన్నారాయణ తెలియజేశారు. పంజాబ్ ముఖ్యమంత్రి సర్దార్ ప్రతాప్‌సింగ్ కైరాన్ దేశంలో కార్లకన్న ట్రాక్టర్ల ఉత్పత్తి ముఖ్యమన్నారు. మహారాష్ట్రలో భూసంస్కరణలవల్ల 90 వేల ఎకరాల భూమి మిగులుభూమిగా తేలిందనీ 30 వేల ఎకరాల్ని ప్రభుత్వం తీసుకుందనీ త్వం ఉత్తర్వు చేసింది.

మరో ఆరునెలల్లో మిగతా భూమి కూడా స్వాధీనం చేసుకుంటుందనీమహారాష్ట్రముఖ్యమంత్రి శ్రీ కన్నంవార్ తెలిపారు.

మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం తక్కువ రేట్లకు ఎరువుల సప్లయిని కోరారు. కాశ్మీర్ ప్రధాని సంసుద్దీన్ తమ రాష్ట్రంలో ఒక ప్రధాన ప్రాజెక్టు మంజూరు కావాలన్నారు. యు.పి. ముఖ్యమంత్రి శ్రీమతి సుచేతా కృపలానీ తన రాష్ట్రానికై 25 కోట్లు అదనముగా కేటాయించాలనికోరారు. (శ్రీమతి కృపలానీ అధిష్ఠానవర్గంతో సంప్రదించకుండా 6 గురు పార్లమెంటరీ సెక్రటరీల్ని నియమించిన విషయం వచ్చేవారం జరిగే పార్లమెంటరీకార్యదర్శుల సమావేశంలో పరిశీలనకు రాగలదని వార్త.)

ముఖ్యమంత్రుల సమావేశం

నేడు కేంద్ర హోం మంత్రి శ్రీ నందా అధ్యక్షతన ముఖ్యమంత్రుల సమావేశం జరిగింది. హిందీ భాషా వ్యాప్తికి శ్రీ నందా అధ్యక్షుడుగా ముఖ్యమంత్రులంతా సభ్యులుగా ఉన్న కాబినెట్ మండలి ఈ సమావేశంలో ఏర్పాటయింది. ఇందులో కేంద్ర మంత్రులు ఎ.కె. సేన్ ప్రొ॥ కబీర్‌లు కూడా సభ్యులుగా ఉంటారు.

ఈ యేడాదితో ముగియవస్తున్న ప్రిసిడెంటిన్ డిక్లెరేషన్‌చట్టం కాలపరిమితిని మరో మూడేళ్ళు పెంచే కేంద్ర ప్రతిపాదనను ముఖ్యమంత్రులు మోదించారు. 1950 నుండి ఇలా ఈచట్టాన్ని పొడిగిస్తూ వస్తున్నారు. విద్యార్థుల్లో అలజడి ప్రవర్తన పరిస్థితులన్ని గురించి కూడా ముఖ్యమంత్రులు పరిశీలిస్తున్నారు.

రష్యాచే అమెరికన్ గోధుమల కొనుగోలు

మాస్కో, నవం 8

అమెరికా మిగులు గోధుమల కొనడానికి సోవియట్ యూనియన్ జరుపుతున్న సంప్రదింపులు సంతృప్తికరముగానే సాగుతున్నాయని త్వరలో ఒక ఒప్పందంకుదిరే అవకాశం ఉన్నదని సోవియట్ ప్రధాని కృశ్చేవ్ తెలిపారు.

ఎన్.జి.ఓలకు దీపావళి పండుగ అడ్వాన్స్

హైదరాబాదు, నవం 8

దీపావళి పండుగ సందర్భముగా 1960-61-62 సంవత్సరాల్లో వలెనే ఈయేడు కూడా పండుగ అడ్వాన్స్ ఇవ్వడానికి రాష్ట్రప్రభుత్వము తలపెట్టింది. ఏ పనివారైనాసరే రు.220కి మించి జీతం పొందేవారికి రు. 75 పండుగ అడ్వాన్స్ ఇవ్వవచ్చునని ప్రభుత్వం ఉత్తర్వు చేసింది.

దీపావళికి నూతన శోభ

మా డ్రై- క్లీనింగ్ మరియు డైయింగ్ మీ వస్త్రములకు నూతన తేజస్సు కల్పించును నమ్మకంతో- వెంటనే పంపండి.

ఫ్యాషన్స్

ఎలక్ట్రిక్ డ్రై క్లీనర్స్

(A. A)

ఉప్పు చేరు, తదితర మురుగుకాల్వల మరమ్మత్తు

మంత్రి శ్రీ ఏ. సి. వెల్లడి

ఏలూరు, నవం 8

డెల్టాప్రాంతాలలోని ఉప్పుచేరు మరియు ఇతర మురుగుకాల్వల మరమ్మత్తు పని చేపట్టడానికి ఈ మ్మిది డ్రెజ్జర్లు తెప్పించడానికి ప్రభుత్వము ఆర్డర్లు చేసినదనీ, అయితే ఇంతవరకు ఒక డ్రెజ్జరుమాత్రమే చేరినదనీ రాష్ట్ర నీటిపారుదల విద్యుచ్ఛక్తిశాఖ మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి తెలిపారు.

ఆర్డరిచ్చిన మొత్తం డ్రెజ్జర్లుగానీ లేదా, అందులో సగంగానీ చేరగానే రెండు, మూడేళ్ళలోపున పెక్కు-మురుగుకాల్వలు రెండు అడుగుల లోతుకు త్రవ్వబడగలదనీ అన్నారు.

పశ్చిమ గోదావరిలో వరదభాధిత ప్రాంతాలను పరిశీలించడానికి గత వారం శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి ఇక్కడికి వచ్చారు.

ఆపని జరిగిన తర్వాత, వరదలల్లో సంభవిస్తే సేద్యపాగాంతాలుచాలావరకు మునిగిపోకుండా ఉండగలవనిచెప్పారు.

యెర్ర కాల్వలో ఇటీవల వరదల వల్ల పత్తిపంటకు కలిగిన భారీ నష్టము ఖమ్మం జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ కె. వెంగళరావు మంత్రికి నందమూరు గ్రామంలో తెలియజేశారు.

హైదరాబాద్‌లో అధికారులు రైతుల సమావేశం

గోదావరి డెల్టా ప్రాంతాలయిన మూడింటిలోనూ రెండవపంటకు నీళ్ళు యిచ్చే ప్రతిపాదనల (లోకలైజేషన్) కు తుది స్వరూపం ఇవ్వడానికిగాను ఈ నెలమూడవవారంలో హైదరాబాద్‌లో అధికారుల, శాసనసభ్యుల, రయితుల సమావేశం జరుగుతుందనీ మంత్రినిడదవోలులో రైతులకు చెప్పారు.

కొవ్వడకాల్వలో వరదలవల్ల తీవ్రనష్టానికి గురిఅయిన ప్రాంతాలలో శ్రీ సుబ్బారెడ్డి పర్యటించారు. అక్కడ మిరపకాయపంటకు వరిపంటకువరదల వల్ల తీవ్రనష్టం కలిగినదనీ తెలుసుకొన్నారు.

చిరకాలముగా ఇక్కడి ప్రజలు ఆందోళన చేస్తున్నట్లు గౌతలా వంపింగ్ పథకం మంజూరైనదనీ, పశ్చిమ సెంబర్‌లో ముఖ్యమంత్రి శంకుస్థాపనచేస్తారనీ మంత్రి తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ నాల్గవ ప్రణాళికా వ్యయం

డిశంబరు 2 నుండి 4 వరకు ఢిల్లీలో చర్చలు

హైదరాబాద్, నవం 8

రాష్ట్ర నాల్గవప్రణాళికలో చేపట్టే పథకాలు వానిపై చేయనున్న వ్యయముపై డిశంబర్ 2, 3, 4 తేదీలలో ఢిల్లీలో ప్లానింగ్ కమిషన్ మరియు రాష్ట్రప్రభుత్వ ప్రతినిధులమధ్య చర్చలు జరుగుతవి.

రాష్ట్ర నాల్గవ ప్రణాళికకాలంలో రూ 450 కోట్లు ప్రభుత్వం ఖర్చుపెట్టదలుస్తున్నది.

కార్మికుల ప్రభుత్వ భీమా పథకం

సెప్టెంబరునెల నివేదిక

హైదరాబాద్, నవం 8

1963 సెప్టెంబరు నెలలో ఉద్యోగ నిర్వహణలో గాయపడి తాత్కాలికముగా పనిచేయడానికి వీలుగాకుండా పోయిన 1084 మందికి మొత్తం రూ 29,648.50 లను చెల్లించడంజరిగింది. శాశ్వతముగా పనిచేయడానికి వీలుగాకుండా పోయినవారికి యిచ్చే సౌకర్యముక్రింద 127 మందికి రూ 22,201,06 లను యివ్వడంతోపాటు ఆశ్రితులకు కలిగించే సౌకర్యంక్రింద భీమా చేసినవారిమీద ఆధారపడిన 62 మందికి రూ 1998,97 లను యివ్వడం జరిగింది. గత నెలలో జరిగిన ప్రమాదాలు 749 కాగా ఈనెలలో 607 జరిగాయి.

ఆపైన, రోగగ్రస్తులకు కల్పించే సౌకర్యంక్రింద 8931 మందికి రూ 94,972,60 లను ఈనెలలో చెల్లించడము జరిగింది. ఇదే సౌకర్యంక్రింద గత నెలలో 8874 మందికి రూ 1,01763.78 లు చెల్లించబడ్డాయి. ఇంతేగాక ఉయ, పిచ్చి, ప్రాణాపాయకరమైన జబ్బులకు గురైన భీమాచేసుకున్నవారికి 171మందికి రు 2,429,71 లు అందజేయబడ్డాయి. ప్రసూతిసౌకర్యముక్రింద 160 మందికి రూ 5,784.91 లను యివ్వడం జరిగింది.

ఆంధ్రప్రదేశ్‌లోవున్న మొత్తము 32 కార్మికుల ప్రభుత్వ భీమా వైద్యశాలకు గతనెలలోచికిత్సకై 1,76,611 మంది రాగా ఈనెలలో 1,81,781 మంది వచ్చారు. ఈనెలలో 90,954 ఇంజక్షనులు చేయబడ్డాయి. 410 ఎక్సరేలు తీయబడ్డాయి. గతనెలలో 62,524 ఇంజక్షన్‌లు ఇవ్వడ, 39 ఎక్సరేలను తీయడంజరిగింది. ఈ పథకము వర్తించే 100 మందికి వైద్యశాలల్లో ఇన్ పేషంటు సౌకర్యము కల్పించబడింది.

శోభకృత్ నామ సం॥ కార్తిక బ॥ నవమి రా 12-32 ముఖ రా 4-24 ప వ 3-51 మొ: 5-33 వరకు
(శాలివాహన శకము: 18-8-1885)
9-11-1963 శని వారము

"లలితాఋతములఁ గుసుమంబులఁ బూజితుఁ జేసి యర్ఘ్యమును గోవును నక్కుల పతికి నిచ్చె విధి పరికల నజ్ఞుండైన యతఁడుఁ గైకొనియెఁ దగన్."

—భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

9 నవంబరు 1963

శని వారము

దేశీయ వైద్యము

—(o)—

నిజామియా జనరల్ హాస్పిటలు లో జరిగిన యూనాని తిబ్బి వైద్య విద్యా గోష్ఠిని ప్రారంభించుచూ ఆంధ్రప్రదేశ్ గవర్నర్ జనరల్ శ్రీ నగేశ్ కొన్ని సూచనలు గావించినారు. ఆ సూచనలు చాల విలువగలవి; మిక్కిలి ఉపయోగకర మైనవి. మనది పేద దేశము. పల్లె పట్టులలోని ప్రజలు విలువగల ఔషధాలను కొనగలిగినవారుకాదు. అంతేకాక సరియైన వైద్యసౌకర్యాలు గూడ చాల తక్కువ. ఇటువంటి పరిస్థితులలో అధిక వ్యయ ప్రయాసలతో కూడిన విదేశ వైద్య విధానాలకన్న దేశీయ వైద్య విధానాలు ప్రజలకు అందుబాటులో నుండి ఉపయోగకరమైనవి. కొన్నిరోజుల క్రింద నగరములోని ఒక ఆయుర్వేద ఉపన్యాస సభకు అధ్యక్షత వహించుచు ఆరోగ్య మంత్రి శ్రీ శివరామ ప్రసాద్ దేశీయ వైద్య విధానాల ప్రోత్సాహానికి సంపూర్ణమైన సహాయము చేయగలమని ఉద్ఘాటించినారు. కేంద్ర ప్రభుత్వము గూడ యీ మధ్య దేశీయ వైద్య విధానాలపట్ల శ్రద్ధాసక్తులను చూపుచున్నది; ప్రభుత్వప్రోత్సాహము సక్రమముగా లభించిన చో దేశీయ వైద్య విధానాలు అభివృద్ధి పొంది ప్రజలకు అపారమయిన మేలు కలిగించగలవని చెప్పవచ్చును.

దేశీయ వైద్య విధానాలను గూర్చి ప్రస్తావించినపుడు ఆలోచించ వలసిన కొన్ని సంగతులు కలవు. మొదటిది ఔషధాల ఉత్పత్తి; పంపకము. ఔషధాల ఉత్పత్తి శాస్త్రీయముగా జరుగవలసి యుండును. రసగంధకాలతో మిశ్రితమైన ఔషధాలను చాల జాగ్రత్తగా తయారు చేయవలసి యుండును. ఇట్లు చేయనందు వలన జరుగగల నష్టాల నిదర్శనాలు కనుపించుచున్న వి. ఔషధాల ఉత్పత్తికి సంబంధించిన మూలికలు గూడ లభించుట కష్టముగా నున్నది. ఈ మూలికల పెంపకానికి అవసరమైన వనముల అభివృద్ధి జరుగవలసి యుండును. రెండవది శాస్త్రీయ పద్ధతులలో వైద్య విద్యాబోధన. దేశీయ వైద్య విధానాలలో విశేషించి ఆయుర్వేదములో నిష్ణాతమైన పాండిత్యముగలవారు తక్కువగా కనుపించుచున్నారు. అందుచేత వైద్య విద్యాబోధనకు, పరిశోధనకు సరియైన అవకాశాలు కల్పించవలెను. మూడవది నిరక్షరాస్యులైన సంచికట్టు వైద్యుల బారి నుండి యీ విధానాలను రక్షించ వలసి యుండును.

మన గవర్నర్ జనరల్ శ్రీ నగేశ్ గారు తాము గావించిన సూచనలలో ఆధునిక విధానాలను గూడ దేశీయ వైద్యము వృత్తిగా గలవారు ఆకళింపు చేసుకొనవలెనని సూచించి యున్నారు. ఈ ఆకళింపు గూడ శాస్త్రీయ పద్ధతులలో జరుగవలసి యుండును. సరియైనశిక్షణ లేనివారు ఆధునిక విధానాలను అవలంబించుట వలన జరుగు నష్టము గూడ అందరికి తెలిసినదే. అందుచేత యీమార్గమున శిక్షణ అవకాశాలు ప్రభుత్వము కల్పించవలసి యుండును. ఇటువంటి శిక్షణ లేనివారు యీ విధానాలను అవలంబించుట ప్రమాదకరము. మొత్తముమీద దేశీయవైద్యవిధానాల ప్రోత్సాహానికి జరుగవలసిన కృషి అపారముగా నున్నది. ఇందుకు అవసరమయిన సహాయ సహకారాలను తగిన సంస్థలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లభింపజేయవలెను.

ట్రాఫిక్ పోలీసులుగా మహిళల నియామకం

మాన్‌హీం, నవం 8

రైన్‌నదీ తీరంలోని పారిశ్రామిక నగరము మాన్‌హీం. మహిళల విమోచన చరిత్రకు అక్కడిప్పుడు కొత్త అధ్యాయము ఆరంభమైంది.

అందాలరాణుల సేవా పథకాన్ని నగర పోలీసు అధికారి తలపెట్టి, ప్రారంభోత్సవము చేశారు.

సుందరి మణులు నీలంరంగు సూటు, తలకు నొక్కుకుని వున్న టోపీ, సల్లని జేబులో నగరచిత్రపటం, కలం, పెన్సిల్‌తో ఇకనుంచి రోడ్లమీద రాకపోకల నిబంధనలను ఉల్లంఘించే వారిని పనికడతారు.

ఈపర్యాటకు మూల కారణాలు రెండు-నగరములో లగినంతమంది మగపోలీసులు లేకపోవడము, అత్యధిక జనాభా కలిగినతన నగరములో రవాణా రద్దీ అధికంగా వుండడము.

నగర పోలీసు అధికారి ఆశ ఏమంటే-పోలీసు దుస్తులలో వున్న సాయుధ పోలీసు భటునకంటె, అందమైన అమ్మాయి చెబితే మగడ్రయివర్లు నాము రాకపోకల నిబంధనలను ఉల్లంఘిస్తున్నామని గుర్తించ గలరేమో అని!

ఆడపోలీసుల పని

ఈకారణాలవల్ల పోలీసులుగా శిక్షణ పొందడము కంటె ఆడపోలీసుల అందము, నడవడిక, చక్కని చూపులు ముఖ్యమువుతున్నాయి వారిని నియమించేది డ్రయివర్లను భయపెట్టడానికి కాదు, మర్యాదగాను, సౌమ్యంగాను డ్రయివర్లు తమతప్పులను తాము తెలుసుకొనేటట్లు చేయడానికి వారు పని చేస్తారు.

ఒక పస్రుసుము చెల్లించకుండా ఒకచోట వీరువెళ్ళి ఒక చీటీని ఆకారుకు అందిస్తారు.

త్వరగా దగ్గరవున్న పోలీసు స్టేషనుకు రమ్మన్న ఆదేశము ఆ చీటిమీద వుంటుంది. ఇలా చేస్తారేమోనని, ఈసుందరాంగులు పెచ్చరికలూ చేయరు. జుర్మానాలు విధించరు.

ట్రాఫిక్ పోలీసులుగా మహిళలనునియమించడమనేది మాన్‌హీం లోనే ప్రథమముకాదు. ఫ్రాంక్‌ఫర్టు నగరములో ముందుగా ఈ ప్రయోగము జరిగింది. ఇప్పటికి అక్కడ పోలీసులలో 30మంది మహిళలు వున్నారు. వీరి సంఖ్య త్వరలో 100కు పెరగనున్నది.

వీరివయస్సు 20కి 40కి మధ్య వుంటుంది. వీరిలో కొందరు వివాహితలు, ఒకామె ప్రాథమిక పాఠశాల మాజీ ఉపాధ్యాయిని.

వీరీఉద్యోగాలకు వచ్చినప్పుడు అడిగినతొలిప్రశ్నకు "మాకు మంచిగాలి శరీర వ్యాయామము కరువు అయింది"అనే కారణముచెప్పారు. ఫ్రాంక్‌ఫర్టులో మహిళలు రోడ్డు దాటటాన్ని క్రమబద్ధం చేస్తారు.

ఇది పశ్చిమ జర్మనీలో వినరాని సంగతి.

ఇతర ప్రధాన నగరాలలో కూడా ట్రాఫిక్ పోలీసులుగా మహిళలను నియమించాలా లేదా అనే విషయమై ఒక నిశ్చయము ఇంకా జరగలేదు.

నవ చైనా వింతలు:

పెర్రితలలు వేసిన పొదుపు ఉద్యమం

సైనికులకు అంగవస్త్రాలు, పొగాకులేని సిగరెట్లు

దుబారా ఖర్చును నివారించి, ప్రభుత్వ ధనాన్ని పొదుపు చేసేందుకు యిటీవల పెకింగ్ ఒక ఉద్యమం ప్రారంభించింది. నిల్వంది వృథా వ్యయంచేస్తూ ప్రభుత్వధనాన్ని దుర్వినియోగపరుస్తూ ముడి పదార్థాలను నిలవ చేయడంలో అశ్రద్ధవహిస్తూ, బుద్ధి పూర్వకముగా వాటిని ధ్వంసపరుస్తున్నందున పార్టీ రంగంలోకి దిగి, పరిస్థితిని అదుపులో పెట్టేందుకు పూనుకుంది. చైనాలో ప్రతి రంగానికీ యీ ఉద్యమం విస్తరించింది. కొన్ని సందర్భాలలో యీ పొదుపు చర్యలు హాస్యాస్పదముగా కూడా వున్నాయి.

సాయుధ దళాలకు కూడా యీ పొదుపు తాఖీదు అందింది. వ్యయకర్తనంపట్ల హెచ్చు శ్రద్ధ వహించాలని కేంటన్ దళాలు హెచ్చరించబడినట్లు "చాన్సి పాడ్" అనే సైనిక వార్తా పత్రిక తాజా సంచికలో పేర్కొనబడింది. పాత ఆయుధాలను జాగ్రత్తగా సంరక్షిస్తూ, తైలం, ఇంధనాలను ఆదాచేసిన వారిపై ప్రశంసాపర్వం కురిపిస్తోంది పార్టీ.

తమ దుస్తులు చిరిగిపోతే తామే కుట్టుకోవాలని సాయుధ దళ సభ్యులను పెకింగ్ ప్రభుత్వం ఆదేశించింది. అందుకు కుట్టు పరికరాలను అందజేసింది. సూదులూ మొదలైన యీ కుట్టు పరికరాలను సైతము సైనికులే తమ తీరికవేళలలో ఉత్పత్తిచేయాలి. ఆ పరికరాలను తమ సంతతికి కూడా "విప్లవ వారసత్వం" గా అందజేయాలని సాయుధ దళ సభ్యులను పెకింగ్ ప్రభుత్వం ఆదేశించింది.

కాంటన్ జనరల్ ఆసుపత్రిలోని మూడవ పార్టీ శాఖ సభ్యులకు కుట్టు సూదుల తయారీ పని అప్పగించబడింది.

చైనాలో వస్త్రాలకు తీవ్రమైన కొరత ఏర్పడినందువల్లనే, పాత వస్త్రాలను మరమ్మతు చేసుకుని బహుకాలం వాడాలని సైనికులకు తాకీదు యివ్వడము జరిగింది. సాధారణంగా చైనా సమాజంలో ఉన్నత ప్రభుత్వాధికారులూ, పార్టీ నాయకుల తరువాత అదృష్టవంతులైన వర్గంగా పరిగణించబడేవారు సాయుధ దళ సభ్యులు వచ్చే ఏడాదికూడా వస్త్రాలు రేషను పెంచబడదనీ, అందువల్ల దుస్తుల సంరక్షణ విషయంలో హెచ్చు శ్రద్ధ వహించాలనిసైనికాధికారులకు తెలియచేశారు.

ఈ మధ్యనే, చైనాలో సైనికుల వస్త్రాల రేషను పెంచబడింది. అది ఎంతో తెలిస్తే మీరు విస్తుపోతారు. సాలుకు ఒకటిన్నర గజాలనుంచి 3 గజాలకు వస్త్రాలరేషను పెంచారు.

చెత్తకూడా బంగారమే

ఈ పొదుపు ఉద్యమం ఎంత వరకూ పోయిందంటే, నేలమీద పారవేసిన చెత్తను కూడా, తిరిగి ప్రోగుచేసి భద్రపరుస్తున్నారట. కాంటన్‌లోని భారీ యంత్రాల ఫ్యాక్టరీ కార్మికులకు దుబారాచేస్తారనీ, అభ్యుదయవాదులు వారనీ చెడ్డపేరు వచ్చిందట. అందుకై ఆ ఫ్యాక్టరీలోని యువజన సంఘ సభ్యులు యీ విధమైన సేవకు పూనుకున్నారు.

అయిదు నెలలలో వారు 10 వేల యువాన్లవిలువైనచెత్త పోగుచేశారట. షాంఘై, హార్బిన్‌లలోని ఫ్యాక్టరీలు కూడా యీ విషయంలో కాంటన్ ఫ్యాక్టరీని అనుకరిస్తున్నాయట.

అయితే ఇందువల్ల మరో సమస్య ఎదురయింది. ఆ చెత్తను ఉపయోగించకపోగా అది క్రుళ్ళి, దుర్గంధనలను విరజల్లుతోందని ఫ్యాక్టరీ మాజీఉద్యోగులు ఫిర్యాదు చేస్తున్నారు.

పొగాకు లేని ధూమపానం

ఈ మధ్య కాంటన్ నుంచి తిరిగి వచ్చిన ఒక వ్యాపారి, అక్కడి పరిస్థితి ఎంతో మెరుగయిందని వర్ణించాడు. ఏమిటయ్యా ఆ మెరుగుదల అని ప్రశ్నిస్తే, అక్కడ వాడే సిగరెట్లలో యిప్పుడు పొగాకు పాలు కూడా వుండనీ, అగ్గి పుల్లలలో పదింట ఏడు వంతుల వరకూ పుల్లలు వెలుగుతున్నాయనీ ఆయన సమాధానము చెప్పాడు.

1961 లో యీ పెద్దమనిషి కాంటన్ వెళ్ళినప్పుడు, రంపపు పొట్టు సిగరెట్లు కాల్చవలసి వచ్చిందట. వాటిలో పొగాకే వుండేది కాదట. విశ్వప్రయత్నము చేస్తేనేగాని అగ్గి పుల్లలు వెలిగేవి కాదట.

భారతదేశంలో విదేశీ పెట్టుబడులు

న్యూఢిల్లీ, నవం 8

ఇండియన్ ఇన్‌వెస్టుమెంట్ సెంటర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆర్. ఎస్. భాత్ విదేశీ పెట్టుబడిదారులు మనదేశంలో పెట్రోలియం మరియు ఎక్కువగిరాకిఉండు సామానుల ఉత్పత్తి పరిశ్రమలందు ద్రవ్యాన్ని పెట్టుబడి పెట్టారని వారికి ఇతర దేశాలలోకన్నా అధికలాభాలు వస్తున్నాయని తెలిపారు.

భారతదేశంలో అమెరికన్ కంపెనీలు 20.9 శాతంవరకు లాభాలు ఆర్జిస్తున్నాయి. ఇవి 1961 సంవత్సర వివరాలివి. ఆ సంవత్సరంలో జపాన్‌లో 9.1 శాతము ఫిలిప్పైన్స్‌లో 19.1 శాతం పెట్టుబడులపై లాభాలు వచ్చాయని శ్రీ భాత్ సూచించారు.

పొరుగుదేశాల మార్కెట్లలో తమ సరుకులు అమ్ముడుపోవడానికి భారతదేశం అనువైన స్థావరంగా విదేశీ పెట్టుబడిదారుల్లు భావిస్తున్నారరని గూడా వీరన్నారు.

18 వ అంతర్జాతీయ పుస్తకప్రదర్శన

బెల్‌గ్రేడ్, నవం 8

యుగోస్లావియా సాంస్కృతిక విద్యాశాఖా మంత్రి జాన్ విపోట్నికు నిన్న సాయంత్రము ప్రారంభోత్సవం చేసిన 18వ అంతర్జాతీయ పుస్తక ప్రదర్శనలో ఇండియా మరో 16 దేశాలు పాల్గొన్నాయి.

ఈ ప్రదర్శనలో 60 విదేశ ప్రచురణ సంస్థలు 90 యుగోస్లావిక్ ప్రచురణ సంస్థలు 60 వేలపుస్తకాలను ఈప్రదర్శనలో పెట్టాయి. ఈప్రదర్శన ఈ నెల 18 వరకు ఉంటుంది.

విరిగిన ఎముకలను అతికేందుకు కొత్త సాధనం

ప్రస్తుతం విరిగిన ఎముకలను అతకడంలో వాటిని జాగ్రత్తగా యథాస్థానంలో పెటి కదలకుండా ప్లాస్టర్ చేయడం అనేపద్ధతి అవలంబింపబడుతోంది. అవి బాగా అతుక్కోవడానికి లోహపుచీలలను కూడా ఉపయోగిస్తున్నారు. కాని ఎముక పునరుజ్జీవం పొందడానికి చాలాకాలం తీసుకుంటుంది. అందుచేత ఆ ప్లాస్టరు ఎక్కువరోజులు వుంచవలసి వస్తుంది.

ఇలాకాకుండా విరిగినఎముకభాగాలను ఒత్తిడిద్వారా ఒకటిగాచేర్చే పద్ధతిపై వైద్యులు ఎక్కువశ్రద్ధ చూపుతున్నారు. అలా చేయగల్గితే విరిగిన ఎముకలను అతకడం త్వరితంగాఅయిపోతుంది.

లోవియట్ యూనియన్‌లోని కేంద్ర ట్రామాటాలజీ అండ్ ఆర్థోపెడిక్ సంస్థలో డా॥ ఒటార్‌గుడుషారి అనే ఆయన అందుకొక సులభమైన సాధనాన్ని కనిపెట్టాడు. దానికి కొన్ని లోహపుచీలలు, స్క్రూలువుంటాయి. ఎముకకు విరిగినచోట పైన క్రింద ఈ లోహపుమేకులు దర్శనమౌతాయి. తరువాత ఆ మేకులను క్రమంగా దగ్గరకు వచ్చేటట్లు స్క్రూచేస్తారు. అలాచేయడము ద్వారా విరిగిన ఎముకభాగాలు దగ్గరకువచ్చి చక్కగా కలుస్తాయి. ఇది చాలా సులభమైన పద్ధతిలని గుర్తించబడింది. దీనివల్ల ఎముకలు చాలా త్వరగాకూడ అతుక్కుంటాయి. ఎందుచేతనంటే, విరిగిన ఎముకభాగాలు బాగా దగ్గరకు వస్తాయిగనుక వాటి మధ్య ఎడంతక్కువగా వుంటుంది. దాని మూలముగా ఆ రెండిటిని అతకడానికి పెరిగేధాతువులు ఎక్కువ పెరగనక్కర్లేదు. అదీగాక చాలా ఆరోగ్యవంతంగా కూడా పెరుగుతాయి. కొన్ని కేసులలో ప్లాస్టరు వేయనవసరం వుండదు.

ఈ సాధనం చాలా తేలికగా వుంటుంది. రోగి అటూ ఇటూ తిరగాడానికిగాని అవయవాలను కదల్చడానికిగానికి ఏ విధమైన ఇబ్బంది కలిగించదు. ఆస్పత్రినుంచి రోగి వెంటనే ఇంటికి వెళ్ళిపోవచ్చు. ఇంటి వద్దనే ఎముకను నయ చేసుకోవచ్చు.

డా॥ గుడుషారి కనిపెట్టిన ఈ సాధనాన్ని అవయవాలను నాగదీయడానికి కూడా ఉపయోగించవచ్చు. పోలియో వ్యాధివల్లగాని, తుంటి ఎముకకు టి.బి.రావడంవల్లగాని ఎముకలు పెరగడం ఆగిపోతే వాటిని దినితో సాగదీయవచ్చు. ఈ సందర్భములో ఎముకల్లోకి దిగగొట్టబడిన చీలలను దగ్గరకు చేర్చడంగాక స్క్రూద్వారా ఎడంఅయేటట్లు చేస్తారు. ఆ ఎముకల మధ్య అలాసర్పడేభాగాలో ధాతువులు పెరిగి క్రమంగా అవి ఎముకగా మారిపోతాయి. అప్పుడు ఎముక పొడగు ఎదగుతుంది. ఈ పద్ధతి ద్వారా 6-8 వారాలలో ఎముకను 11-12 సెంటీమీటర్ల పొడుగు ఎదిగేటట్లు చేయవచ్చు.

దాతారుపల్లి గీతపారిశ్రామికులలో తీవ్రసంఘర్షణ, ఒకరిదుర్మరణం

(మా. వి.)

భువనగిరి, నవం 8

భువనగిరి తాలూకా దాతారుపల్లి గ్రామ గీతపారిశ్రామికులకు ఆత్మాభిమానాలపై విరుచాలుతున్నమయి, రెండు ముఠాలుగా ఏర్పడి విద్వేషాలు పెంచుకున్నారు. ఈ ఆదివారం రాత్రి 11 గంటలకు బత్తినిబాల్ రాజు ఈదుల కాపుకయి వెళ్ళగా ఆతనిని ఎవరో హత్యగావించినట్లు తెలుస్తున్నది. పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు ప్రారంభించారు. పోలీసు అజాగ్రత్త వలన గ్రామాలప్రజలు తమ తమ ఇష్టప్రకారము తిరుగుచు దౌర్జన్యములకు పూనుకొనుచున్నారని గ్రామాలలో తగాదాలను రెచ్చగొట్టి వారిపై ప్రభుత్వముకట్టుదిట్టాలు చేయుటకు పూనుకొని గ్రామాలలో, శాంతిని కాపాడాలని కోరుచున్నారు.

సింకియాంగ్, పాక్, కాశ్మీర్ ప్రాంతం సరిహద్దు ఎల్లలు

ఏరియల్ సర్వే పూర్తి

కరాచి, నవం 8

చైనా సింకియాంగ్ రాష్ట్రము మరియు పాక్ ఆక్రమిత కాశ్మీరు భూభాగం మధ్య సరిహద్దుల నిర్ణయానికై విమానం ద్వారా ఫొటోల తీసి సర్వేచేసేపని పూర్తిఅయింది. ఈ సర్వే సరిహద్దు ఎల్లల వేయడానికై తోడ్పడగలదు

ఈ ఏరియల్ ఫోటోగ్రాఫిక్ సర్వే పని 1963 జూన్‌లో చేపట్టబడి అక్టోబరులో పూర్తి అయింది.

తన సైనిక పాటవ పెంపుదలను కప్పిపుచ్చడానికిపాకిస్తాన్ ఎత్తులు

భారతదేశముపై పాకిస్తాన్ కొత్తపక్కీలో తిరిగి దుష్ప్రచారము ప్రారంభించింది. భారతదేశము వైమానిక విన్యాసాలు ప్రారంభించే సమయము చూచి, పాకిస్తాన్ యీ ప్రచారాన్ని తీవ్రతరం చేసింది. భారతదేశ రక్షణ సన్నాహాలపట్ల పాకిస్తాన్ భయ సందేహాలను వెలిబుచ్చుతూ భారీ ఎత్తున సాగించిన ప్రచారానికి వాస్తవిక రూపం ఇచ్చి ఇతరులను నమ్మించడానికి కాశ్మీరులో యుద్ధవిరమణ రేఖకి భారత ప్రాంతములోగల చాకునాట్ గ్రామములో పాకిస్తాన్ అల్లర్లు లేవదీసింది. తమ ప్రాంతముపై నేదురాక్రమణ జరిపేదేశం ఎక్కడైనా ఉంటుందా? చైనా ప్రచార లక్ష్యాల కనుగుణముగా పాకిస్తాన్ ఈ ఎత్తుగడ ప్రారంభించింది.

చైనా 1962 అక్టోబరులో భారతదేశముపై భారీ ఎత్తున పచ్చిదురాక్రమణ జరపడంతో భారత ఉపఖండానికి యావత్తూ ప్రమాదం ఏర్పడింది. అప్పుడు చైనా దురాక్రమణ ఫలితాలను పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ సైతం పసిగట్టగలిగాడు. 1962 నవంబరు 6వ తేదీన అయూబ్ ఖాన్ ప్రధానమంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూకు వ్రాసిన లేఖలో "భారత ఉపఖండం భద్రతను కాపాడే గురుతర బాధ్యత మీ భుజస్కంధాలపైన ఉన్నదని మేము పూర్తిగా గుర్తించాము" అని వ్రాశారు.

కిందటి సంవత్సరం చైనా, భారతదేశంపై దాడిచేయలేదనీ చైనా సాగిస్తున్న ప్రచారానికి పాకిస్తాన్ విదేశాంగమంత్రి ఇప్పుడు వంత పాడుతున్నాడు. అమెరికా, బ్రిటనులకు చెందిన అత్యున్నత ఉద్యోగులతో పాకిస్తాన్ విదేశాంగమంత్రి పైమాటలు చెప్పారట. పాకిస్తాన్ పత్రికలు, రేడియో ఇదే పద్ధతిలో భారతదేశముపై వ్యతిరేక ప్రచారాన్ని కొనసాగిస్తున్నాయి. చైనా తమపై దాడి ప్రారంభించిందని భారతదేశము సంహించుకుంటున్నదనీ, చైనా తిరిగి దురాక్రమణ జరిపే అవకాశములేదనీ పాకిస్తాన్ పత్రికలు, రేడియో అంటున్నాయి.

మిత్రదేశాలనుంచి భారత దేశము స్వీకరించిన సహాయాన్ని చైనా సైనిక తత్వంవల్ల ప్రపంచానికి కలుగనున్న ముప్పు దృష్ట్యా చూడాలి. హిమాలయాలకు దక్షిణాన చైనా సామ్రాజ్య విస్తరణ కాంక్షకు భారతదేశముతొలి లక్ష్యమైంది. భారతదేశం తగిన కుట్టుబాట్లు చేసుకోకపోతే పాకిస్తాన్‌తో సహా ఆ ప్రాంతం యావత్తుకూ ప్రమాదం సంభవించేది.

విదేశ ఆయుధసహాయం ముందుగా భారతదేశానికి లభించినా, ఆ ప్రాంతంలోని చిన్న దేశాల ప్రాదేశికభద్రతనూ స్వాతంత్ర్యాన్నీ రక్షించుకుని, ప్రపంచశాంతినీ, ప్రజాస్వామ్యాన్నీ పరిఢవిల్లచడానికి అవకాశం కల్పించింది. కాశ్మీరులోని 2,000 చదరపు మైళ్ళ భారతభూభాగాన్ని చైనాకు దఖలుపరుస్తూ చైనా-పాకిస్తాన్‌తో హద్దుపుడిగాచేసుకున్న సరిహద్దు ఒప్పందం పొరుగు దేశాలపై చైనా దురాలోచనలకు చిహ్నం.

ఇండియా-పాకిస్తాన్‌ల మధ్య ఎట్టి విభేదాలున్నా భారత ఉపఖండము సుస్థిరత, శాంతి ఉభయుల శ్రేయస్సుకూ అవసరమని అందుకుభిన్నంగా పాకిస్తాన్ వ్యవహరించదని నమ్ముతున్నానని భిన్నముగా వ్యవహరించే భారతదేశ భవిష్యత్తుగాక యీ ప్రాంతంలోని స్వతంత్ర దేశాలన్నింటికీ ప్రమాదం తప్పదనీ భారత ప్రధాన మంత్రి 1962 నవంబరు 12వ తేదీన అయూబ్ ఖాన్‌కు వ్రాసిన లేఖలో పేర్కొన్నారు.

ప్రధానమంత్రి వాగ్దానం

పాకిస్తాను భయ సందేహాలను నివృత్తి చేయాలన్న ఉద్దేశ్యంతో, భారత ప్రధాన మంత్రి పాకిస్తానుకు అభయహస్తం ఇచ్చారు. మిత్రదేశాల నుంచి లభించే ఆయుధాలను చైనా దురాక్రమణ ప్రతిఘటనకు మాత్రమే భారతదేశం వినియోగిస్తుందనీ. ఇతరత్రా వినియోగించదనీ శ్రీ నెహ్రూ పాకిస్తానుకు వాగ్దానం చేశారు. భారతదేశం చైనాకు లొంగిపోతే ఆ ప్రాంతములోని స్వతంత్ర దేశాలన్నింటికీ ముప్పుతప్పదని శ్రీ నెహ్రూ స్పష్టం చేశారు.

నిర్యుద్ధ సంధి చేసుకోవల్సిందిగా భారతదేశం-పాకిస్తానును పదేపదే కోరింది. పాకిస్తాను సహకరించలేదు. వాస్తవాన్ని విస్మరించి, భారతదేశం చిన్న దేశాలను బెదరకనీయదనీ, హిందూ మహాసముద్ర ప్రాంతములో నాయకత్వం కోసం భారతదేశం పెనుగులాడుతున్నదనీ పాకిస్తాను నాయకులూ, పత్రికలూ ఉవ్వెత్తు ప్రచారం సాగించాయి. భారత రాజ్యాంగములోని ఆదేశ సూత్రాలకనుగుణముగా ఇతర దేశాలతో భారతదేశం సంబంధాలను పెంపొందించుకుంటున్నది. ఆసియా, ఆఫ్రికాలలోని దేశాలకు వలస పరిపాలననుంచి విముక్తి పొందడానికి భారతదేశం చేసిన సహాయము చరిత్రాత్మకమైనది.

శాంతి సాధన కృషి

ఆగ్నేయాసియా దేశాల ఆర్థిక పురోభివృద్ధికి భారతదేశం తగినంత సహాయంచేసింది. బర్మా, కొలంబో ప్రణాళిక క్రింద, సింహళం, ఇండోనీషియా, మలయా, థాయ్‌లాండ్, వియత్నాం, నేపాల్ దేశాలకు చెందిన 2,800 మందికి భారతదేశం శిక్షణ కార్యాలను కల్పించింది. ఇతర సహాయం కూడా చేసింది.

యుద్ధం వల్ల ఛిన్నాభిన్నమైన కొరియా, మధ్యప్రాచ్య దేశాలలో శాంతి సంరక్షణకు భారతదేశం చేసిన కృషి ఐక్యరాజ్యసమితి ప్రశంసలందుకొన్నది. ఆసియా, ఆఫ్రికాలలోని సుదూర ప్రాంతాలలో సహాయకార్యక్రమాల నిర్వహణకు ఐక్యరాజ్యసమితి అనేకసార్లు భారతదేశాన్ని కోరింది. శాంతిస్థాపన కార్యక్రమాలలోపాల్గొనవల్సిందిగా అన్నిసార్లు భారతదేశానికి పిలుపురావడమే భారతదేశంయొక్క శాంతికాముకతకు నిదర్శనం.

పశ్చిమ దేశాలు భారతదేశానికి ఆయుధ సహాయం చేయడాన్ని పాకిస్తాన్ వ్యతిరేకించడంలో "ఆసియాలో సైనికబల సమస్థాయి సిద్ధాంతం" యిమిడి వున్నది. అయితే ఏ దేశాల మధ్య ఈ సమస్థాయి అన్న ప్రశ్న వస్తుంది. ఆసియా ఖండంలోని యీ ప్రాంతంలో పరి

రు. 3 వేల దొంగతనం

హైద్రాబాద్, నవం 8

గుంటూరు జిల్లా కిప్సు రా పూ రు గ్రామంలో రు. 3వేల మేరకు బంగారు నగలు నగదు దొంగతనము జరిగింది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బిహార్‌లో గ్రామదాన ఉద్యమం

ఇందోర్, నవం 8

బిహార్ రాష్ట్రములోని గయా జిల్లాలో ఈ మధ్య జయప్రకాశ్ నారాయణ పర్యటించినప్పుడు 26 గ్రామాలు "గ్రామదానం" గా లభించాయి.

టెండర్ నోటీసు

గత టెండర్ అమ్మకమునుండి మినహాయించబడిన కోప్స్‌తోసహా దిగువ కోప్సుకు టెండర్లు 10-12-63 సా॥ 3-0 గం. పంపవలెను. అట్టి వాటిని దిగువ సంతకం చేసినవారి కార్యాలయంలో అదేరోజు తెరువబడును.

టెండర్ ఫారములను దిగువ సంతకం చేసిన వారి కార్యాలయంలో 10-12-63 మ॥ 12-0 గం. వరకు పొందవచ్చును.

12-6-1963 తేది టెండర్ నోటీసులోగల అన్ని నిబంధనలు యీ టెండర్‌కుకూడా వర్తించును.

ఉద్దేశ్యంగల టెండరుదార్లు ఇతర వివరములను దిగువ సంతకం చేసిన వారి కార్యాలయంనుండి పొందవచ్చును.

కంట్రాక్టు వివరములు	పని పద్ధతి
రేపన్‌పల్లి రేంజి	
1. కోప్ నెం. II పార్టు 1, కోలమార్క్ ఎఫ్. ఎస్.	సెలక్షన్-కమ్-ఇంప్రూవ్‌మెంట్.
2. కోప్ నెం. I పార్టు I, డిచ్‌లి ఎఫ్. ఎస్.	సెలక్షన్-కమ్-ఇంప్రూవ్‌మెంట్ వర్కింగ్ సర్కిల్.
పర్మిల్లి రేంజి	
3. సి. నెం. VIII పాన్ హితగల వరుస నెంబర్లు	సెలక్షన్-కమ్-ఇంప్రూవ్‌మెంట్.
4. ఖాసా మోడంతు గ్రామ సర్వేయయిన గ్రామం నెం. 111/18, 111/16, 111/21, 111/19, మోడంతు గ్రామములో సర్వేకాని ప్లాట్ల నెం. 39, 40/1, 40/2, 42/3 43, 44, 45, 46, 47.	బాగావున్న ప్రాంతములు
5. ఖాసా మోడంతు గ్రామ సర్వేకాని నెం. 42/2, 42/1, 41/2, 41/1, 38 మరియు మోడంతు గ్రామం, సర్వే నెంబర్లు: 7/1, 10/4, 109/13 మరియు 16/28.	బాగావున్న ప్రాంతములు

డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్

చాందా: 29-10-63. సౌత్ చాందా డివిజన్.

హైద్రాబాద్ ఆస్‌బెస్టాస్ సిమెంట్ ప్రొడక్ట్సు లిమిటెడ్

రిజిష్టర్డ్ ఆఫీస్: సనత్‌నగర్, హైద్రాబాద్

తేది: 5-11-63

ప్రకటన

దిగువ తీర్మానముల పరిశీలించి అవసరమనిపించేయెడల సవరించి లేక యథాప్రకారం ఆమోదించుటకుగాను హైద్రాబాద్ ఆస్‌బెస్టాస్ సిమెంటు ప్రొడక్ట్సు లిమిటెడ్ యొక్క అసాధారణ సర్వసభ్య సమావేశమును హైద్రాబాద్ సనత్‌నగర్‌లోని కంపెనీ రిజిష్టర్డు కార్యాలయములో 2-12-1963 సోమవారం సా॥ 4-0 గం॥ జరుపబడునని ఇందుమూలముగా తెలుపనైనది.

(1) సాధారణ తీర్మానం:-

"1961 ఇన్‌కంటాక్స్ చట్టం 35 సెక్షన్ ప్రకారం అనుమతించిన సంస్థలకు సైంటిఫిక్ రిసర్చ్‌కొఱకు రు. 10 లక్షల వరకు చందా చేయుటకు డైరెక్టర్ల బోర్డు ఆమోదించినదని ఇందుమూలమున తీర్మానించనైనది"

(2) ప్రత్యేక తీర్మానం:-

"కంపెనీ అసోసియేషన్ ఆర్టికల్స్ యొక్క 175 ఆర్టికల్‌లో పేర్కొనబడిన రిజిష్టర్లు మరియు డాక్యుమెంట్లతోసహా కంపెనీచే నిర్వహించబడి తనిఖీ రిజిష్టర్లు, పుస్తకములు, ఇతర అన్ని డాక్యుమెంట్లను కంపెనీ అసోసియేషన్ ఆర్టికల్స్ మరియు 1956 కంపెనీల చట్టము యొక్క నిబంధనల ననుసరించి కంపెనీ రిజిష్టర్డు కార్యాలయంలో పనిరోజులలో ఉ॥ 10-30 నుండి 12-30 వరకు సంబంధించి వ్యక్తులనుండి నోటీసు వచ్చిన 24 గంటలలోపు తనిఖీ కొరకు ప్రవేశమిచ్చుటకై తీర్మానించనైనది".

బోర్డు అనుమతిన

హైద్రాబాద్ ఆస్‌బెస్టాస్ సిమెంటు ప్రొడక్ట్సు లిమిటెడ్.

జి. ఆర్. దేశాయ్

కార్యదర్శి (కంపెనీ లా)

గమనిక:- కంపెనీ సభ్యుడు సమావేశమునకు హాజరై వోటు చేయవచ్చును. తన తరపున వోటు చేయుటకు ప్రాక్సీని నియమించుకోవచ్చును. అట్టి ప్రాక్సీ కంపెనీ సభ్యుడై వుండనవసరంలేదు.

నోటు:- కంపెనీల చట్టంయొక్క 173 సెక్షన్‌లో కోరబడిన ప్రకారము అనుబంధించబడిన వివరణాత్మకమైన జాబితాలో పూర్తి ప్రకటనను కంపెనీలో రిజిష్టరయి అడగుల ప్రకారము వాటాదార్లకు విడిగా పంపబడి యున్నది.

పేరుపొందిన చికిత్స

జమ్మివారి లివర్‌క్యూర్

పనిబిడ్డల లివర్, స్ప్లీన్ వ్యాధులకు పరమౌషధము

వ్యాధి లక్షణాలను అదిలోనే గుర్తించండి:

ఆకలి మందగించటం – అజీర్తం – చిరాకుగా ఏడుస్తూండటం – కొంచెంగా జ్వరం – పొట్ట పెరగటం – పుట్టిరంగుగా లేదా తెల్లగా విరేచనం.

జమ్మివారి డాక్టర్లు ముఖ్యమైన పట్టణాలకు ప్రతి నెలా వస్తారు. వివరాలకు వ్రాయండి:

జమ్మి వెంకటరమణయ్య అండ్ సన్స్

హెడ్ ఆఫీసు మద్రాసు-4.

బ్రాంచీలు: బొంబాయి-4 - బెంగుళూరు-2 — కలకత్తా-7 — ఢిల్లీ-6 — సికింద్రాబాద్ — లక్నో — నాగపూరు-1 — బాల్సా-4 — తిరుచిరాపల్లి-2 — విజయవాడ-3 — విజయనగరం.

బాలల దినోత్సవ సందర్భంగా ఈ నెల 6వ తేదీన రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ వ్యాస, చిత్ర రచన పోటీలు నిర్వహించింది.



హైదరాబాద్-ఎ

ఆదివారం నవంబరు 0

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ, 6-40 ఆం-వా, 6-45 భక్తిరంజని (విజయవాడ నుండి రిలే), 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ (విజయవాడనుండి రిలే, 7-30 అమరవాణి, 7-45 మల్లికార్జున కాన్సూరు: ఖయాల్, 8-00 ఆం-వా, 8-15 దేశభక్తి గీతాలు: బృందగానం, 8-30 హైద్రాబాదు బి వలె, 9-00 బచ్చోంకేలియే, 9-30 హైద్రాబాదు బి వలె, 11-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 చిత్రజగత్, 1-00 రంగవల్లి, 1-40 హిం-వా, 1-50 తె-వా 2-00 ప్రాదేశికు సుగంసంగీత్, 2-10 ఉ-వా, 2-20 బాల వినోదము, 3-00 ప్రసార సమాప్తి.

3-30 రేడియో సంగీత్ సమ్మేళన్ (మద్రాసు నుండి రిలే), 5-00 ప్రసార విశేషాలు.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ప్రసుతాంశము, 6-20 నగరవాణి, 7-00 తె-వా, 7.15 మహఫిల్-ఇ-షేర్: స్త్రీయకవిత (ఉర్దూ), 8-45 మౌలానా అబ్దుల్ కలామ్ ఆజాదు ప్రసంగము (ఉర్దూ), 8-55 ప్రస్తుతాంశం, 9-00 ఆం-వా, 9-15ఉ-వా, 9-30 హైద్రాబాదు బి వలె, 10-30 ఆం-వా, 10-35 హైదరాబాదు బి వలె, 11-00 ప్రసార సమాప్తి.

హైద్రాబాద్-బి

కడప

252.1 మీ (1190 కిలోసై)

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై)

(హైదరాబాదు మాతమే)

89.42 మీ (3355 కిలోసై)

ఉ॥ 6-30 హైద్రాబాదు ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

8-00 హైద్రాబాదుఎవలె, 8-30 రేడియో సంగీత్ సమ్మేళన్ మన్నార్‌గుడి సావిత్రిఅమ్మాళ్: గోటువాద్యం ఎన్. సి. హెచ్. కృష్ణమాచార్యులు: వయొలిన్, టి. ఎస్. రంగనాయకి: మృదంగము, 10-00 ఆంధ్ర వాగ్గేయకారుల చరిత్రము రూపకము రచన: బి. రజనీకాంతరావు, 11-00 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 12-30 హైద్రాబాదు ఎ వలె, 2-10 డి. ఇ. పట్టమ్మాళ్, 2-20 హైద్రాబాదు ఎ వలె, 3-00 ప్రసార సమాప్తి.

3-30 హైద్రాబాదు ఎ వలె, 5-00 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైద్రాబాదు ఎ వలె, 6-20 గ్రామస్థుల కార్యక్రమం, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము. 7-30 రేడియో సంగీత్ సమ్మేళన్ రాధ, జయలక్ష్మి ఎమ్. ఎస్. అనంతరామన్: వయొలిన్, పాల్ఘాట్ కృష్ణమణి: మృదంగం, కె. ఎం. వైద్యనాథన్: ఘటం, 8-55 హైద్రాబాదు ఎ వలె, 9-15 ఆంగ్లములో, 9-25 విరామ సంగీతము, 9-30 రేడియో సంగీత్ సమ్మేళన్ (బెంగుళూరు నుండి రిలే), 11-00 ప్రసార సమాప్తి.

విజయవాడ

(357.1 మీ 840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 ప్రసార విశేషాలు, 6-40 ఆం-వా 6-45 భక్తిరంజని, 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ, 7-30 అమరవాణి (హైద్రాబాదు నుండి రిలే), 7-45 సుబర్ణ సంగీత: టి. వి. రత్నము, 8-00 ఆం-వా, 8-15 దేశభక్తి గేయాలు, 8-30 రేడియో సంగీత్ సమ్మేళన్ (హైద్రాబాదు నుండి రిలే), 10-00 ఆంధ్ర వాగ్గేయకారుల చరితము సంగీత రూపకం (హైద్రాబాదు నుండి రిలే), 11-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 రేడియోనూనూస్‌రిల్, 12-40 పాఠాల సావిత్రిదేవి, 1-00 రంగవల్లి స్త్రీల కార్యక్రమం (హైద్రాబాదు నుండి రిలే), 1-40 హిం-వా 1-50 తె-వా, 2-00 ప్రసారసమాప్తి.

3-30 రేడియో సంగీత్ సమ్మేళన్ [మద్రాసు నుండి రిలే], 5-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 నేటి విశేషం, 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 రేడియో సంగీత్ సమ్మేళన్ (హైద్రాబాదునుండి రిలే), 8-55 ప్రస్తుతాంశము, 9-00 ఆం-వా, 9-15 ఆంగ్లములో, 9-25 ఈ నెల పాట, 9-30 రేడియో సంగీత్ సమ్మేళన్, 10-30 ఆం-వా 10-35 రేడియో సంగీత్ సమ్మేళన్, 11-00 ప్రసార సమాప్తి.

జాతీయ శిక్షణ పథకం విస్తరణ

ప్రతి రాష్ట్రానికీ ఒక ప్రాంతీయ కార్యాలయం

బొంబాయి, నవం 8

జాతీయ క్రమ శిక్షణ, వ్యాయామ విద్యా సమన్విత పథకం సత్వర విస్తరణ దృష్ట్యా రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లలో అదనపు ప్రాంతీయ కార్యాలయాలు నెలకొల్పాలని జాతీయ క్రమ శిక్షణ పథకం తాలూకు ఉన్నతోద్యోగుల సమావేశం నిర్ణయించింది. ఈ సమావేశానికి ఈ పథకం నిర్వహణశాఖ డైరెక్టరు జనరలు మేజరు జనరలు ఎ. యస్. పధానియా అధ్యక్షత వహించారు.

ఈ పథకం ప్రధానముగా ప్రాంతీయ కార్యాలయాల ద్వారానే నిర్వహించవలసి వున్నందున ప్రతి రాష్ట్రానికీ ఒక ప్రాంతీయ కార్యాలయాన్ని నెలకొల్పాలనీ అధ్యక్షులు అన్నారు.

శిక్షా, చార్‌వాహాలలోని రెండు కేంద్ర శిక్షణ సంస్థలలోకి అధ్యాపక శిక్షణార్థులను అఖిల భారత ప్రాతిపదికపై ప్రాంతీయ కార్యాలయాల ద్వారా చేర్చుకుంటారు. ఆర్నెల్ల కోర్సులో చేరడానికి మెట్రిక్యులేషన్ పరీక్షలో ఉత్తీర్ణులైతే చాలు. శిక్షణ కాలంలో జీతం కు 85 రూపాయలు స్టయిపెండు ఇస్తారు. అధ్యాపకులుధరించవల్సిన దుస్తుల విషయంలో కూడా నిర్ణయం జరిగింది. ఈ సమన్విత పథకాన్ని యిక ముందు కూడా కేంద్ర ప్రభుత్వమే నిర్వహిస్తుంది. అయితే రాష్ట్ర ప్రభుత్వాల సహకారము అవసరం.

మేలురకం విత్తనాల ఉత్పత్తి పథకం

సహకార వ్యవసాయ సంఘాలతో డ్వాటు

న్యూఢిల్లీ, నవంబరు, 8

గ్రామాలలో మేలురకం విత్తనాల ఉత్పత్తి, పంపిణీ పథక నిర్వహణలో సహకార వ్యవసాయ సంఘాలుకూడ పాల్గొనాలని కేంద్ర సమాజ వికాస సహకార మంత్రిత్వశాఖ, కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రిత్వశాఖకు సంప్రతించి నిర్ణయించింది.

సహకార వ్యవసాయ సంఘాలు ఆ పథకం అమలులో పాల్గొనవల్సిందిగా సలహా యివ్వాలని కేంద్ర సమాజ వికాస సహకార మంత్రిత్వశాఖ రాష్ట్ర ప్రభుత్వాలను కోరింది. అయితే మేలురకం, విత్తనాల ఉత్పత్తి, సేకరణలను అజ్మాయిషీ చేసే రాష్ట్ర వ్యవసాయ శాఖలు ఆ విధంగా ఉత్పత్తిచేసిన తప్పకుండా అమ్ముడవుతాయని వాగ్దానం చేయాలని సూచించారు.

రాష్ట్ర వ్యవసాయ శాఖల సిబ్బందీ సాంకేతిక సలహా నిరంతరంగా అవసరమౌతూ వుంటుందనీ, మేలురకం విత్తనాల ఉత్పత్తిచేసే సహకార వ్యవసాయ సంఘాలకు అట్టి సహాయం లభించేట్లు రాష్ట్ర ప్రభుత్వాలు చూడాలనీ కేంద్ర మంత్రిత్వశాఖ రాష్ట్ర ప్రభుత్వాలకు పంపిన లేఖలో కోరింది.

శరీరదారుఢ్య పరీక్షాపోటీలు

న్యూఢిల్లీ, నవంబరు 8

శరీరదారుఢ్య పెంపుదల, జాతీయ పథకం కింద శరీర దారుఢ్య పరీక్షా పోటీలు నవంబరు 25, 26, 27 తేదీలలో దేశవ్యాప్తంగా జరుగుతాయి. ఈపోటీలలో పాల్గొనదల్చినవారు పేర్లను నమోదు చేసుకొనే ఆఖరుతేది 1963, నవంబరు 18. ప్రవేశరుసుములేదు.

ఈపోటీలు 1960 నుంచీ ప్రతీ ఏటా నిర్వహిస్తున్నారు. వీటిలో గెల్చిన వారికి "మూడు నక్షత్రాలు", "రెండు నక్షత్రాలు","ఒకనక్షత్రం"గలపిన్నులు బహూకరిస్తారు. వాటితో బాటు యోగ్యతాపత్రాలు కూడా ఇస్తారు. "మూడు నక్షత్రాల" బహుమతి పొందినవారికి 1964 ఫిబ్రవరిలో జాతీయ పోటీ నిర్వహించి, శరీర దారుఢ్య జాతీయ బహుమతులు బహూకరిస్తారు.

ఈ పోటీకి సంబంధించిన నమోదు ఫారాలు, యితర వివరాలూపరీక్షా కేంద్రాలనుంచిగాని, రాష్ట్ర ప్రభుత్వాల విద్యాశాఖలకు చెందిన జాతీయ శరీరదారుఢ్య పెంపుదల వ్యవహారాల అనుబంధాన ఉద్యోగులనుంచిగాని పొందవచ్చు.

కామరాజ్ పథకం వల్ల ఎక్కువ స్వేచ్ఛ లభించింది

మాజీ ఆర్థిక మంత్రి మురార్జీదేశాయి ప్రకటన

నాడియాడ్, నవం 8

కామరాజ్ పథకంవల్ల అధికముగా లాభపడినవారిలో తాము ఒకరమని మాజీ ఆర్థిక మంత్రి మురార్జీదేశాయి ఇక్కడ తెలిపారు. ప్రభుత్వంలో ఉండి గత పదిహేడు సంవత్సరాలలో తాము పొందలేని స్వేచ్ఛను ఇప్పుడు పొందామన్నారు వీరు.

స్థానిక జిల్లా కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ దేశాయి కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు ఇప్పుడు సమర్థంగా పనిచేస్తున్నదని తరచుగా సమావేశమవుతున్నదని కాంగ్రెసువాదులపై వస్తున్న అవినీతి నేరాల విచారణకు కమిటీలు వేస్తున్నదని తెలిపారు.

కాంగ్రెసువాదులు ఐక్యంగా వ్యవహరించి సంస్థను పునరుద్ధరింప చేయాలనీ వీరు కోరారు. ఒకప్రశ్నకు సమాధానమిస్తూ బంగారం కంట్రోలు నిబంధనల విషయమై తమ అభిప్రాయాలలో మార్పులేదన్నారు.

రాష్ట్రపతి నేపాల్ పర్యటన పూర్తి

కాట్మండు, నవం 8

నేపాల్ నాల్గురోజుల పర్యటనను పూర్తిచేసుకొని రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నేడుస్యూఢిల్లీకి వెళ్లారు

వర్తమాన రాజకీయాలు:-

కొలంబో రాజ్యాల రెండవ సమావేశం

అంతర్జాతీయ రాజకీయాలలో ఈ మధ్య మళ్ళీ కొలంబో ప్రతిపాదనల ప్రస్తావన వచ్చింది. భారత-చైనా సరిహద్దు వివాదాన్ని పరిశీలించేందుకు ఆఫ్రికా-ఆసియా దేశాలకు చెందిన విదేశాంగ మంత్రుల స్థాయిలో కొలంబో రాజ్యాల ద్వితీయ సమావేశం జరపవలసిందని ఘనా అధ్యక్షులు తక్కిన అయిదు రాజ్యాలకు సూచించారు. ఆ సమావేశములో ఇండియా, చైనాల ప్రతినిధులు సరిశీలకులుగా పాల్గొనాలని కూడాఆయన సూచించారు.

సద్భావనతో కూడిన ఘనా అధ్యక్షుని ప్రతిపాదనలో లక్ష్యం భారత-చైనా సరిహద్దు సమస్యా పరిష్కారానికి దోహదం చేయడమే సరిహద్దు వివాదను శాంతియుతంగా పరిష్కరించుకోవాలనే లక్ష్యంతో కొన్ని నిర్మాణాత్మకమైన సూచనలతో భారత ప్రభుత్వం ఏప్రిల్ 3వ తేదీన చైనా ప్రభుత్వానికి ఒక పత్రం పంపింది. చైనా ప్రభుత్వము దానికి సమాధానము పంపకపోవడంవల్ల సెప్టెంబరు 6వ తేదీన భారతదేశము మరో పత్రం పంపింది. సెప్టెంబరు 23 వ తేదీన ఘనా అధ్యక్షుడు పై ప్రతిపాదన చేసే వాటికి కూడా చైనా ప్రభుత్వం భారత ప్రశ్నానికి సమాధానము పంపలేదు. అక్టోబరు 9వ తేదీన చైనా భారత ప్రభుత్వానికి సమాధానము పంపింది. కొలంబో రాజ్యాల మధ్య వర్తిత్వం కింద భారత చైనా సరిహద్దు సమస్యకు పరిష్కారము సాధించేందుకు చైనా సుముఖంగా లేదని చైనా సమాధానమువల్ల తేలింది అంతేకాదు. ప్రస్తుతానికి భారత ప్రభుత్వముతో యీ విషయమై సంప్రదింపులు జరిపేందుకు కూడా చైనా యిష్టపడడంలేదు.

కొలంబో రాజ్యాల ద్వితీయ సమావేశము జరపాలా, అక్కర లేదా అన్న విషయాన్ని కొలంబో మహాసభలో పాల్గొన్న ఆరు రాజ్యాలే నిర్ణయించవలసి వుంది. ఆ సమావేశములో భారత ప్రతినిధులు పరిశీలకులుగా పాల్గొనే విషయం ఆ ప్రధానము భారత-చైనా సరిహద్దు సమస్యా పరిష్కారానికి కొలంబో ప్రతిపాదనల ప్రాతిపదికపై కొలంబో రాజ్యాలు పూర్తి ప్రయత్నాలు ప్రారంభించడం భారతదేశానికి సంతోషకరమైన విషయమే. తన సైనికబలాన్ని ప్రదర్శిస్తూ ఆక్రమణ ప్రణాళికలనే ఆమోదించాలనీ, లేకపోతే సమస్య పరిష్కారం కానే కాదనీ కొలంబో రాజ్యాలనూ భారతదేశాన్ని బెదిరించి, లొంగదీసుకోవాలనే ఉద్దేశం ఉంటేతప్ప, యీ ఆరు ఆఫ్రికా, ఆసియా దేశాలూ నైతికంగా తనపై తెచ్చే ఒత్తిడిని చైనా ప్రతిఘటించజాలదు. వాటికి సమ్మతి తెలియజేయవలసే వుంటుంది.

గతనెలలో శ్రీమతి భండార్‌నాయకే కెయిరో పర్యటన సందర్భముగా, శ్రీలంక, సంయుక్త అరబ్ రిపబ్లిక్ ప్రభుత్వాధినేతలు కొలంబో ప్రతిపాదనలపై తిరిగి చర్చ జరిపారు. భారతచైనా దేశాలమధ్య ఉద్రిక్తతను తొలగించి, సామరస్యాన్ని తిరిగి జనింపచేసేందుకు కొలంబో రాజ్యాలు కృషిని కొనసాగించాలని వారు విడుదలచేసిన సంయుక్త ప్రకటనలో వుంది. దీనినిబట్టి కొలంబో ప్రతిపాదనలకు వారెంత విలువ, ప్రాముఖ్యం యిస్తున్నారో ద్యోతకమవుతుంది. ఆత్మగౌరవానికి భంగం కలిగే పరిస్థితులలో భారతదేశం చైనాతో సంప్రదింపులు జరపడానికి ఎన్నడూ యిష్టపడదు. కాని, శాంతియుత పద్ధతులద్వారా, చర్చలద్వారా విభేదాలనూ, వివాదాలనూ పరిష్కరించుకోవాలన్న సంప్రదాయసిద్ధమైన భారత విధానాను సారం, చైనా తన ధోరణిని మార్చుకుంటే, చైనాతో చర్చలు సాగించడానికి భారతదేశం సర్వదా సన్నద్ధమే,

శ్రీమతి వి.ఎస్. రమాదేవికి బధిరాంధ పాఠశాలలో పీడ్కోలు

హైద్రాబాద్, నవం 8

మలక్‌పేటలోని బధిరాంధ పాఠశాల పాట్రన్ శ్రీమతి వి.ఎస్. రమాదేవి కేంద్ర ప్రభుత్వ న్యాయమంత్రిత్వశాఖలో రిసెర్చి ఆఫీసరుగా నియమింపబడి ఢిల్లీకివెళ్ళి పోతున్నందున పాఠశాలలో ఒక పీడ్కోలుసభ జరిగింది. రాష్ట్ర అంధ సంక్షేమ సంఘంలో ఆమె కార్యవర్గ సభ్యురాలు కూడా. ఈ సంఘానికామె "జీవేమ" నాటక సమాజం ద్వారా ప్రదర్శనలిచ్చి సేకరించిన ధనం రు. 800 విరాళముగా ఇచ్చిఉన్నారు. పీడ్కోలు సమావేశానికి బధిరాంధ పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ టి.ఆర్. కుప్పుస్వామి అధ్యక్షత వహించారు.

నాగరిక్ వాణిజ్యాలు

మెసర్స్ కల్యసూర్యనారాయణ ఉస్మాన్‌గంజ్ అండ్ కమీషన్ ఏజంటు నెం. 41412 (42232)

హైదరాబాద్, నవంబరు 6

(క్వింటల్ ధరలు)

(క్వింటల్ అంటే 100 కిలోగ్రాములు)

పాలాకులుబియ్యం	62-00 64-00
గుజ్జులు	65-00 68-00
19 నెంబర్లు	58-00 61-00
దొడ్డుబియ్యం	56-00 57--50
బసంగి	54-00 50-00
వానకరాములు	59-00 61-00
బంగారు తీగెలు	75-00 76-00
గొట్టెబియ్యం	50-00 52-00
24 నెంబర్లు	73-00 76-00
ఎస్.కె.కె. బియ్యం	71-00 73-00
కొత్తసాంబర్లు	68-00 80-00
పాతసాంబర్లు	69-00 81-00
కుసుమబియ్యం	64-00 65-00
పచ్చజొన్నలు	80-00 82-00
చప్టిజొన్నలు	80-00 87-00
తెల్లజొన్నలు	40-00 46-00
పసుపు	155-00 175-00
కందులుపెద్దవి	65-00 70-00
కందులుచిన్నవి	55-00 62-00
మినుములు	59-00 64-00
సెనగలు	49-00 52-50
పెసలు	45-00 52.00
ఉలవలు	28-00 30-00
బెల్లం	100-00 110-00
మిరపకాయలు	180-00 265-00
చింతపండు	45-00 70-00
వుల్లిగడ్డ	20-00 29-00
యెల్లిగడ్డ	80-00 95-00
తెల్లనువ్వులు	89-00 107-00
ఆముదాలు	55-00 59-00
ధనియాలు	60-00 75-00
కుసుమలు	44-00 48-00
ఇలాతిపల్కు పెద్దది	100-00 113-00
ఇలాతిపల్కు సం॥1కి	60-00 70-00
బన్సిగోధుమలు	51-00 65-00
శర్‌బతిగో	51-00 58-00
కందిపప్పు పెద్దది	90-00 93-00
కందిపప్పు చిన్నది	80-00 82-00
సెనగపప్పు	56-00 62-00
మినుపపప్పు	80-00 83-00
పెసరపప్పు	60-00 66-00
పల్కు నూనె 10కిలో	16-75 16-81
కల్నిపిండి	24-50
ప్రత్తిగింజలు	34-00 35-00

దక్షిణ వియత్‌నామ్ విప్లవంలో మృతులు

సైగాన్, నవంబరు 3

దక్షిణ వియత్‌నాంలో ఈ మధ్య జరిగిన సైనిక విప్లవంలో 33 మంది చనిపోయారని 235 మంది గాయపడినారని అధికారికంగా ప్రకటింపబడింది.

4 వ సంయుక్త వారం

వినోదకల్పనలో అద్వితీయం, వెండితెర విలాసచిత్రాల్లో అపురూపం, రోమాంచ సంఘటనలతో ఉత్తమమైన జానపదగాథ

విఠల్ ప్రొడక్షన్స్:

గురువును మించిన శిష్యుడు

(తెలుగు)

నిర్మాత, దర్శకుడు: బి. విఠలాచార్య.

సంగీతం: కోదండపాణి.

తా: కృష్ణకుమారి, కాంతారావు, రాజనాల, సత్యనారాయణ, లాకాసత్యం, ముక్కామల, రాజశ్రీ, బృందావనం.

అశోక్ రాజేశ్వర్

హైదరాబాద్ సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30

మరియు లక్ష్మి- వరంగల్.

—పూర్ణా విడుదల.

6వ సంయుక్త వారం

ఫిలిమ్స్ అండ్ టెలివిషన్ (62)

ఉస్తాదోంకే ఉస్తాద్

తా॥ అశోక్‌కుమార్, ప్రదీప్ కుమార్, షకీల్, జానీవాకర్, హెలెన్, అన్వర్, షకీలాబాను, షేక్ ముక్తార్.

దర్శకత్వం: బ్రిజ్. సంగీతం: రవి.

ప్యాలెస్ అలంకార్

హైద్రాబాద్ సికింద్రాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30

మరియు సింధ్-లాతూర్

-మ్యూజికల్ ఫిలిమ్స్ విడుదల.

15 వ వారం

శాశ్వతమైన పాటలు కడుపుబ్బ నవ్వించు హాస్యం

రావల్ ఫిలిమ్స్:

దిల్ హి తో హై

* రాజ్‌కపూర్, నూతన్, ప్రాణ్, నజీర్ హుసేన్, సబితా ఛటర్జీ.

జమ్‌ఖుద్ - హైద్రాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30.

గుల్బర్గా- బారంగాబాద్.

-శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల.

24 వ వారం!

ప్రభాత్ సెలెక్టు

హైద్రాబాద్ లోలారం

ఆటలు: 2-45, 6-00, 9-30.

నేటి రాత్రి నేటి రాత్రి

భాస్కర్ ప్రొడక్షన్స్:

"చెఱపకురా చెడేవు"

(కొత్త ప్రింటు) (తెలుగు)

దర్శకత్వం: భాస్కరరావు సంగీతం: ఘంటసాల

తా: ఎన్. టి. రామారావు రేలంగి, (కీ. శే. ఆర్. నాగేశ్వరరావు) అమర్‌నాథ్, రాజసులోచన, జానకి, లక్ష్మీరాజ్యం, సూర్యకాంతం

ప్యారడైజ్ -సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30 గం॥

ఎ వ సంయుక్త వారం

ప్రతి పాట ప్రతి దృశ్యం ప్రేక్షకుల నత్మయుల జేయును

ఎవరెస్టు పిక్చర్స్:

సునేరి నాగిన్

(కలర్‌లో 9 రీల్స్ గలవు)

దర్శకత్వం: బాబూభాయ్ మిస్త్రీ

సంగీతం: కళ్యాణ్‌జీ ఆనంద్‌జీ

రాయల్ హైదరాబాదు కృష్ణా హైదరాబాద్

నటరాజ్ - సికింద్రాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30.

— శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల.

33 వ..... వారం.....!

రీగల్ 2, 6, మరియు 9.45

లలితా శివజ్యోతి ఫిల్మ్స్ వారి:

లవంగి

33వ వారం: రాజరాజేశ్వర్ —వరంగల్
6వ వారం: నాగేశ్వర్ —కొత్తగూడెం
5వ వారం: భారత్ —కరీంనగర్
4వ వారం: శ్రీకృష్ణా —సూర్యాపేట
3వ వారం: సిటీటాకీస్—రాయచూర్

—చక్రమియా విడుదల.

అఖిలభారత శిల్ప పారిశ్రామిక సంఘం

ఏలూరులో జరిగిన కార్యవర్గ సమావేశం వివరాలు

కాకినాడ, నవంబరు 8

9-11-68వ తేదీన ఏలూరులో జిల్లా కాంగ్రెసు భవనములో అఖిల భారత శిల్పపారిశ్రామిక సంఘ కార్యవర్గ సమావేశము శ్రీ డి. యస్. ప్రకాశరావు గారి అధ్యక్షతన జరిగినవి.

సభకు వివిధజిల్లాలనుండి అనేకమంది సంఘసభ్యులు విచ్చేసిరి. సభ్యులు యీ దిగువ తీర్మానములను హర్షామోదములతో వెలిబుచ్చిరి. తీర్మానముల జాబితా యిందులో జతపర్చడమైనది.

సాయంకాలము స్థానిక కాంగ్రెసు కార్యాలయములో బ్రహ్మాండమయిన బహిరంగసభ జరిగినది. సంఘాధ్యక్షులయిన శ్రీ డి. యస్. ప్రకాశరావు గారు అధ్యక్షత వహించిరి. హైదరాబాదు గోల్డుసిల్వర్ వర్క్స్ అసోసియేషన్ శిల్పా[illegible] సంఘ అనుబంధ సం[illegible]ధ్యక్షులయిన శ్రీ వై. ఎస్. రావుగారు సభను ప్రారంభిస్తూ కేంద్ర ప్రభుత్వము యిటీవల చేసిన సడలింపు ప్రభుత్వ ప్రతిపక్ష వర్గ నాయకులు కొంతమంది వారే చేయించామని చెప్పుకొంటున్నారనిన్నీ, అది కేవలము అమాయక స్వర్ణకారులను వారి స్వార్థపరత్వంకోసం మోసగించాలని చేసే దుష్ప్రచారమనియుప్రభుత్వ ప్రతిపక్ష వారులు ఎప్పుడయినా ఏమయినా చేయగలరేమో అను విషయము స్వర్ణకారులే గుర్తించుకోవలసిన బాధ్యతున్నదనియు తెలియజేస్తూ శాంతియుతమయిన సక్రమమార్గముల ద్వారా స్వర్ణకారులకు పునరావాసము కలిగించుటకు అవిరళకృషి చేస్తున్న శిల్పపారిశ్రామిక సంఘమునకు స్వర్ణకారులెల్లరు సంపూర్ణ సహాయము చేయవలసినదనియు హెచ్చరించిరి.

రాష్ట్ర శిల్పపారిశ్రామిక కోశాధికారయిన శ్రీ వరదా బసవరాజుగారు శిల్పపారిశ్రామిక సంఘం 1948 సంవత్సరములో అవతరణ పొందినట్లు కాలక్రమేణా అనేక అవాంతరాలవల్ల అది పటిష్టత కావకపోవడం తిరిగి 1962 సంవత్సరంలో ప్రస్తుత సంఘాధ్యక్షులయిన శ్రీ డి. యస్. ప్రకాశరావుగారు ఎన్నికయినప్పటి నుండి పంచవృత్తులకు సంబంధించిన వారికే గాక అందులో ప్రత్యేకముగా స్వర్ణకారుల నిమిత్తమై యీ సంఘ మహర్నిశలు సేవచేస్తున్నదని తెలియజేసిరి.

శిల్పపారిశ్రామిక సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ నలబాటి సంఘము యొక్క భావి కార్యకలాపములను వివరపరిచిరి.

సంఘాధ్యక్షులయిన శ్రీ డి. యస్. ప్రకాశరావుగారు వారి అంతిమోపన్యాసములో ప్రస్తుతం శ్రీ టి. టి. కృష్ణమాచారిగారు ప్రకటించిన సడలింపు స్వర్ణకారులకు వృత్తికులుగ తేదనియు, బంగారు నియంత్రణచట్టం అమలులోనికి రానిపూర్వము కూడా దేశములోని స్వర్ణకారుల జీవితం కడుదైన్యావస్థలో యున్నవి గావున స్వర్ణకారులకు ప్రత్యామ్నాయ వృత్తులు కల్పించుటయే వారి జీవన్ముక్తి సాధనమనియు అలక్ష్యం సిద్ధించువరకు పారిశ్రామిక సంఘం తమ అవిరళకృషిని శాంతియుత మార్గముల ద్వారా కొనసాగిస్తూనే ఉండునని తెలియజేసిరి.

రాష్ట్రములోని ఏబంగారు వ్యాపారస్థులయితే స్వర్ణకారుల జీవితములను పీల్చి నిస్సహాయులుగా, నిస్తేజులుగా జేసి లక్షలాది గడించిరో అట్టివారు దేశంలో చేయు హర్తాళులకు నిరశన ప్రదర్శనకు చేయాతనీయ బూనుట మిక్కిలి విచారకరమని తెలియ జేసిరి.

జాతీయ అంతర్జాతీయ రాజకీయ రంగములలో మనదేశంక్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్న యీ సమయములో ప్రభుత్వాన్ని పడగొట్టాలని కొంతమంది ప్రతిపక్ష వారులు చేసే యత్నమే యీ హర్తాళ్ల రూపమని యిట్టిదానిని స్వర్ణకారులుగాని తదితర ప్రజలెవ్వరు సహాయ మిచ్చుట మంచిదికావని అధ్యక్షులు శ్రీ డి ఎస్. ప్రకాశరావుగారు ప్రస్తావించిరి.

యాంటీ బయాటిక్స్‌లో మరికొన్ని కొత్తమందులు

ఆధునిక వైద్య శాస్త్రంలో సూక్ష్మక్రిముల (బాక్టీరియా) పెరుగుదలను అణచివేసే యాంటి బయాటిక్ మందులు యెక్కువగా వాడబడుతున్నాయి. ఇదివరకెంతో ప్రమాదకరమనుకునే వ్యాధులు యిప్పుడు దీనితో నయం చేయబడుతున్నాయి.

యాంటి బయాటిక్సు పరిశోధనలో గత 20 ఏళ్ళ అనుభవం యింత వరకు ఏ చికిత్సకు లొంగని రెండు ప్రమాదకరమయిన వ్యాధులను- రసి (వైరస్) ద్వారా వ్యాపించే అంటు వ్యాధులు,ప్రమాదకరమైన ట్యూమరు [కణితి]లను- నయం చేయడానికి దారిచూపింది.

న్యూక్లియర్ యాసిడ్ పైజరిగిన పరిశోధనలలో రసియొక్క వంశపారంపర్య లక్షణాలకు సంబంధించిన సమాచారం తెలిసింది. న్యూక్లియిక్ యాసిడ్ నిర్మాణంలో వచ్చే లోపాలవల్ల పుట్టకురుపు కణితి వస్తోందని శాస్త్రజ్ఞులు నమ్ముతున్నారు. న్యూక్లియుకుయాసిడ్ నిర్మాణ లోపం వల్ల శరీరంలో మాంస కృత్తుల సంయోగ విధానమూ, జీవకణాలను అదుపులోపెట్టే మెకానిజమూ క్రమం తప్పుతాయి. దానివల్ల ఈ వ్యాధి వస్తుంది.

రసాయనిక వైద్యంలో ముఖ్యమైన మెట్టు

న్యూక్లియుకు యాసిడ్ యొక్క రసాయనిక లక్షణాలపై జరిగిన పరిశోధనలో రసికి కణితి కణాలకు సంబంధించిన న్యూక్లియుకు యాసిడ్‌లను అదుపులో పెట్టగల యాంటి బయాటిక్సు కనిపెట్టబడ్డాయి.

యాక్టినోమైసిన్ గ్రూపునకు చెందిన యాంటిబయాటిక్సు, రిబో న్యూక్లియుకు యాసిడ్ పై పనిచేస్తాయని నిరూపితమైంది.

మిటో మైసిన్ అనే యాంటిబయాటికు, కణాలలోని డేసా ఆగ్జిరిబోవో న్యూక్లియుకుయాసిడ్ నునిర్మూలిస్తుంది- ప్యూరో మైసిన్‌అనే మరో యాంటి బయాటికు రిబోసోమ్స్‌లోని మాంస కృత్తుల సంయోగపు ఆఖరిదశను నిరోధిస్తుంది.

ఆ విధంగాశరీరకణాలలోని ముఖ్య భాగాలలో జరిగే సంయోగాలను అక్కరలేదనుకుంటే తొలగించడానికి యాంటీబయాటిక్సు చక్కని సాధనాలు.

ఉదాహరణకు, యాక్టినో మైసిన్ సహాయంతో కణంలోని రిబో న్యూక్లియుకు యాసిడ్ సంయోగాన్ని నిలిపివేశారు. రసియొక్క రిబో న్యూక్లియుకుయాసిడ్ సంయోగానికి అటంకమూ లేకుండా ఈపని చేయగలిగారు. దీని ఆధారంగా రసిని నిరోధించే మందులను తయారు చేయడానికి అవకాశం లభించింది.

పుట్టకురుపు కణితికి లేపనం

సోవియట్ యూనియన్ వైద్యశాస్త్ర ఎకాడమివారు మిటో మైసిన్ లేపనాన్ని తయారు చేశారు. దీనిని రిగాలోని ప్రయోగ వైద్యశాలలో ఇతర వైద్యాలు పనిచేయని పెద్ద పెద్ద పుట్టకురుపు కణితులకు ఉపయోగించి చూశారు. చికిత్స పూర్తిఅయే సరికి కణితిలోని పుట్టకురుపు కణాలు నశించి. ఆరోగ్యకరమయిన కణాలు వచ్చాయి, దీనిపై యింకా పరీక్షలు జరుగుతున్నాయి.

పుట్టకురుపుకి, రసికి, వ్యతిరేకంగా యాంటిబయాటిక్సును కనిపెట్టడంలో వైద్యశాస్త్రం యింకా ఆరంభ దశలోనే వుంది. వాటిని కనిపెట్టడానికి యెంతోకృషి, కేంద్రీకరణ కావాలి. భవిష్యత్తులో కనిపెట్టబడే యాంటి బయాటిక్సుకి శాస్త్రీయ సహకారం చాలా ముఖ్యమయినది.

(జార్జిగాజి)

భువనగిరి హమాలి కార్మికులకు లైసెన్సులు

మార్కెట్ నుండి పొందుటకు అంగీకారము

భువనగిరి, నవం 8

భువనగిరి హమాలి సంఘ కార్మికులు ఈమధ్య మార్కెట్ కార్యాలయ ఆవరణలో మార్కెట్ కమిటీ అధ్యక్షులవారు ఏర్పాటుచేసిన సమావేశములో పాల్గొనిరి.

టి. లక్ష్మారెడ్డి, హనుమంతరావు, మార్కెట్ సూపరింటెండెంటు తదితరులు కార్మికుల క్షేమముకోరి లైసెన్సు వివరములు వివరించిరి. దానిపై కార్మికులు లైసెన్సులు పొందుటకు అంగీకరించిరి.

ఇనుపపట్టా తయారీకై కర్మాగారం

లండన్, నవం 8

తీగె మరియు ఇనుపపట్టాలను తయారుచేసే ఒక కర్మాగార స్థాపనకు భారతదేశపు హిందూస్థాన్ స్టీల్ లిమిటెడ్ వారు 28 లక్షల స్టెర్లింగ్‌ల కాంట్రాక్టును ఒక బ్రిటిష్ సంస్థకు ఇచ్చారు.

దీనిలో 250 వేలటన్నుల ఇనుపపట్టా ఏటా తయారుచేయబడుతుంది.

హిందీ పత్రిక సంపాదకుల అరెస్టు

నాగపూరు, నవం 8

అభ్యంతరకరమైన వార్తను ప్రచురించినందుకు స్థానిక హిందీ దిన పత్రిక నవభారత్ సంపాదకుడు శైవేంద్ర కుమార్ మరియు ఈ పత్రిక మాస పత్రిక సంపాదకుడు శైవనారాయణ ద్వివేది భారత రక్షణ నిబంధనల క్రింద అరెస్టు చేయబడినారు.

భువనగిరిలో వృత్తి పన్ను హెచ్చింపు

పారిశ్రామికులు, చిన్న వ్యాపారుల ఆందోళన

[మా. వి.]

భువనగిరి, డిసెం 8

స్థానిక మునిసిపాలిటీవారు వృత్తి పన్నులు, పారిశ్రామికులు మరియు చిన్న వ్యాపారులపై హెచ్చింపు చేయుచు వేలసంఖ్యలో వ్యాపారములు చేసేవారిపట్ల ఈపన్ను హెచ్చించకపోవడం ఇక్కడ ఆందోళనను కలిగిస్తున్నది.

బీద వ్యాపారులకు పారిశ్రామికులకు ఈ పన్నుల హెచ్చింపు పెద్ద భారంగామారినది. ఎవరినోటచూసినా హెచ్చుపన్నుల విషయంతప్ప వేరొకటి లేదు. ప్రజలు హెచ్చుపన్నుల నిరాకరణోద్యమమునకు ఆలోచిస్తున్నారు.

ఖమ్మంజిల్లా రచయితల సంఘం

సాహిత్య అకాడమీకి ప్రతినిధిగా మోరియా పేరు ప్రతిపాదన

ఖమ్మం, నవంబర్ 8

ఖమ్మంజిల్లా రచయితల సంఘ నూతన కార్యవర్గ సమావేశం, సంఘ ఉపాధ్యక్షులు శ్రీ కె.సూర్యనారాయణ అధ్యక్షతన ఇటీవల సంఘ కార్యాలయంలో జరుపబడింది.

జిల్లా రచయితల సంఘ కార్యదర్శి శ్రీ కళాకారె అప్పారావు గత సమావేశం వివరాలను పేర్కొన్నారు. అనంతరం సంఘ పూర్వ అధ్యక్షులు శ్రీ హీరాలాల్ మోరియా రచయితల సంఘమును తన అనుబంధం చేసుకుంటూ ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ పంపిన లేఖాంశమును వివరించారు.

అనంతరం సాహిత్య అకాడమీకి జిల్లా ప్రతినిధిగా శ్రీ హీరాలాల్ మోరియాను శ్రీ పబ్బరాజు గోపాలరావు సూచించారు. శ్రీ గోపాలరావు సూచనను శ్రీ పుల్లాగొట్ల వెంకటేశ్వర్లు బలపరిచారు.

ఈ సందర్భంగా శ్రీ వెంకటేశ్వర్లు ఎన్నో సంవత్సరాలుగా భాషాసేవ చేస్తూ, బహు గ్రంథ రచయితలుగా, మంచివక్తలుగా, ప్రజాసేవకులుగా, ఖ్యాతిగడించిన శ్రీ మోరియా గారిని ప్రతినిధిగా ఎన్నుకొనడం ఎంతో సముచితమైన విషయమనీ, వారి యాదర్శ కృషితో జిల్లా సాహిత్య ప్రగతి ఇతోధిక ప్రాచుర్యం పొందుతూన్నదని వివరించారు.

అనంతరం శ్రీ మోరియా ఏకగ్రీవంగా సంఘ ప్రతినిధిగా ఎన్నుకోబడ్డారు.

శ్రీ మోరియా కృషిని ప్రశంసిస్తూ ఇంకా శ్రీయుతులు సికందర్ మొహసిన్, రాజ్యసభ సభ్యులు శ్రీ కోటపున్నయ్య, కళాకారె అప్పారావు, పబ్బరాజు గోపాలరావు, రావెళ్ళ వెంకట్రామారావు, షేకుమవాబూల్ అలీగారలు ప్రసంగించారు.

శ్రీ హీరాలాల్ మోరియా తమ ప్రసంగంలో "ఖమ్మం జిల్లా రచయితల సంఘం గతపదిసంవత్సరాలుగా ఎంతో ప్రశంసార్హమైన కృషిచేస్తూ నేటికి అభివృద్ధినందుచుండడంచాలాసంతోషదాయకమైన విషయమనీ, తెలంగాణాలోనేగాక యావదాంధ్రలో ప్రఖ్యాతి వహించిన శ్రీయుతులు దాశరథి కృష్ణమాచార్యులు, తాళ్లూరి రామానుజస్వామి, డి. రామలింగం, కీ॥శే॥ హరిరామలింగశాస్త్రి, కీ॥శే॥ ఊటుకూరు రంగారావువంటి ఉత్తమకవులు ఈ సంఘ కార్యకర్తలు గావుండి సాహిత్యాభివృద్ధికి ఎనలేని కృషిచేశారనీ, వారితో కలిసి పనిచేసే సదవకాశం నాకు కలగడం ఎంతో భాగ్యంగా ఆనందిస్తున్నాననీ" అన్నారు. అనాటినుంచి ఈనాటివరకూ అవిచ్ఛిన్నముగా సారస్వత వికాసానికి కృషిచేస్తూ తిరిగి నేడు ఈ సంఘకార్యకర్తలుగా సాహిత్యపరులుగా ఆంధ్రసాహితీ లోకానికి పరిచయమై శ్రీయుతులుపుల్లాభొట్ల వెంకటేశ్వర్లు, రావెళ్ళ వెంకట్రామారావు, పబ్బరాజు గోపాలరావు, కొలిపాక మధుసూదనరావు, మారిరాజు రంగారావువంటి యువకవులు తమ అమూల్య రచనలద్వారా జిల్లా సాహిత్య వ్యాప్తికిఇతోధికకృషి చేస్తున్నారనీ, సాహిత్యపరులు, కవులు నేడు సమైక్యంగా దేశాభివృద్ధికి కృషి చేయవలసిన అవసరం ఎంతైనా వుంది. రచయితలకు, కళాకారులకు అవసరమైన తోడ్పాటును ఈనాడు ప్రభుత్వపక్షంగా సంపూర్తిగా లభించకపోవడం విచారకరమైన అంశమే అయినప్పటికీ భవిష్యత్తులో అలాంటి లోటు పూర్తి కాగలదనే విశ్వాసం వుంది" అన్నారు. అకాడమీకి ప్రతినిధిగా తమను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు శ్రీ మోరియా తమ హార్దిక కృతజ్ఞతలు తెలిపారు.

సమావేశ అధ్యక్షులు శ్రీ కె.సూర్యనారాయణ ప్రసంగిస్తూ "సమైక్యంగా ఈనాడు జరిగిన ఏకగ్రీవ నిర్ణయం ఎంతో సముచితమైనదనీ ఇట్టిఐక్యతనే ముందు ముందు పాటించి సాహిత్య ప్రగతికి కృషిచేస్తారని ఆశిస్తున్నామన్నారు. రచయితల సంఘ పూర్వ ప్రధాన కార్యదర్శి కీ॥శే॥ ఊటుకూరు గంధప్రచురణకుగాను జిల్లారచయితల సంఘం గైకొన్న నిర్ణయం తామెరిగినదేననీ అందుకు ముమ్మరంగా కృషి జరగాల్సివున్నదనీ వివరించారు. అంతేగాక వారి కుటుంబ ఆర్థిక సహాయక నిధిసేకరణ త్వరలో పూర్తిచేయాలనీ ఇందు మిత్రులు ప్రత్యక్షహింపచాలనీ విజ్ఞప్తి చేశారు. ఈ విషయమై ఇంతవరకు కృషిచేసిన శ్రీయుతులు రావుల పాటి సత్యనారాయణరావు, రావెళ్ళ వెంకట్రామారావు ప్రభృతులకు కృతజ్ఞతలు తెలిపారు.

కార్యదర్శి కృతజ్ఞతలతో సమావేశం ముగిసింది.

బొంబాయిలో నైజీరియా కార్మిక మంత్రి

బొంబాయి, నవం 8

నైజీరియా కార్మిక మంత్రి జె.ఎం. జాన్‌సన్ బొంబాయిలో మూడు రోజుల మకాంకయి ఢిల్లీనుండి నేడు వచ్చారు.

ముడి ఇనుము ఎగుమతికి ప్రత్యేక సౌకర్యాలు

విశాఖపట్టణం రేవులో ఏర్పాటు

విశాఖపట్టణం, నవంబరు 8

అమెరికానుంచి 2000 టన్నులరేవు సామగ్రి వీటిని అమర్చటానికి కొందరు అమెరికన్ ఇంజనీర్లు రాపటముతో ఒరిస్సా ముడి ఇనుము ఎగుతుల ప్రాజెక్టు మరొక ముఖ్య ఘట్టానికి వచ్చింది.

మొదట్లో ఏటా 20లక్షల టన్నుల ముడి ఇనుమును ఇండియానుంచి జపానుకి ఎగుమతి చేయటం ఈ ప్రాజెక్టు ఉద్దేశ్యం. దీనివల్ల ఇండియాకు పదికోట్ల రూపాయలకు సమమైన విదేశీ మారక ద్రవ్యం లభిస్తుంది. నిండుగా సహజ సంపదలుండీ ఇదివరకు అభివృద్ధిలోకి రాకుండా ఉన్న ఈ ప్రాంతము అభివృద్ధికి ఈ ప్రాజెక్టువల్ల గణనీయమైన దోహదం జరుగుతుంది.

ముడి ఇనుముమ విశాఖపట్టణము రేవులో ఓడలకు ఎక్కించటానికి యంత్రాలను ఏర్పాటుచేస్తారు. ఈయంత్ర సామగ్రి ఇటీవలనే అమెరికానుంచి వచ్చి దిగింది. ఈ సౌకర్యం ఏర్పాటు చేయటానికి 9,00,000 రూపాయలు ఖర్చు అవుతుంది. ఇది 1974 పూర్వార్థములో సిద్ధమవుతుంది. ఈ ఖర్చులకు అమెరికా ప్రభుత్వం తన సహాయ కార్యక్రమము పరంగా ధనం లభింపజేస్తున్నది.

అమెరికా 1958లో ఒరిస్సా ముడి ఇనుము ప్రాజెక్టుకి తన ఆసియా ఆర్థికాభివృద్ధి సహాయ నిధినుంచి తొమ్మిది కోట్ల రూపాయల మేరకు సహాయం అందజేసింది. ఇప్పటి ఈ సహాయము దానికి అనుబంధంగా జరుగుతున్నది.

ఒరిస్సా ముడి ఇనుము ప్రాజెక్టు దాదాపు పూర్తి కావచ్చింది. దీనిలో నాలుగు కార్యక్రమాలున్నవి: (1) 88 బురువద్ద ఒక కొత్తగని తవ్వకము ప్రారంభించటం, (2) 450 మైళ్ళ దూరం ఈ ముడి ఇనుము రవాణా నిమిత్తం రైలుదారి నిర్మించటము, (3) ఈ దారిన ముడి ఇనుముతోలే రైళ్ళకు డీజిల్ రైలింజనులు లభింపచేయటము, (4) విశాఖపట్టణం రేవును ఈ ముడిఇనుము ఎగుమతి త్వరగా జరగటానికి వీలుగా అభివృద్ధి పరచటం కిరిబురూ గనులలో మొదటి సాలుకు 20 లక్షల టన్నుల లెక్కను ముడి ఇనుము ప్రత్యక్షం జరుగుతుంది. ఇది జపానుకు ఎగుమతి అవుతుంది. తరువాత తరువాత ఈ గనిలో ఏటా 50 లక్షల టన్నుల లెక్కను ముడిఇనుము లభిస్తుందనుకుంటున్నారు.

ఆసియా ఖండంలో స్వతంత్ర దేశాల మధ్య ఆర్థిక సంబంధ బాంధవ్యాలను అభివృద్ధిపరిచే తలంపుతో అమెరికా ఏర్పాటు చేసిన ఈ ఆసియా ఆర్థికాభివృద్ధినుంచి వచ్చిన సహాయముతో తెప్పించే 25 డీజెల్ రైలింజనులను ఈ ముడి ఇనుమును విశాఖపట్టణానికి చేరవేసే రైళ్ళకు ఉపయోగిస్తారు.

ఒరిస్సా ముడిఇనుము ప్రాజెక్టు జయప్రదంగా జరగాలంటే విశాఖపట్టణం రేవులో ఈముడిసరుకు నిల్వకు ఓడలకు ఎత్తటానికి యంత్రాలు ఏర్పాటు చేసినంత మాత్రాననరిపోదు. ఈ ముడి ఇనుమును ఆలస్యంలేకుండా జపానుకు పంపే ఏర్పాటుకూడా అవసరం. ఎందుకంటే ఈ కిరిబురూ గనులలో నుంచే కాకుండా రూరు భారతదేశంలో రైలదిలాగనులనుంచికూడా ముడి ఇనుము 1966 తరువాత విశాఖపట్టణం రేవుకి ఏటా 40లక్షల టన్నుల చొప్పున వస్తుందనుకుంటున్నారు.

ఇప్పుడు విశాఖ పట్టణం రేవునుంచి ఏటా 30 లక్షల టన్నుల ముడిఇనుము యెగుమతి అవుతున్నది. కిరిబురూ, రైలదూ గనులలో పూర్తిగా ప్రత్యక్షం ప్రారంభమైనప్పుడు ఏటా కోటి టన్నుల ముడి ఇనుము విశాఖ పట్టణం రేవుకి యెగుమతి నిమిత్తం చేరుతుంది. ఇది అంతా కూడా రైలు వ్యాగనులనుంచి దింపి, ఆలస్యంలేకుండా ఓడలకు యెత్తవలసి ఉంటుంది. లేకపోతే ఈ రేవునుంచి జరిగే ఇతర ఎగుమతి దిగుమతులకు ఆటంకం యేర్పడుతుంది.

ఇట్లా సరుకు దించటానికి ఎత్తటానికే ఇప్పుడు అమెరికా నుంచి వచ్చిన యంత్ర సామగ్రి అమూల్యమైనదిగా ఉపయోగపడుతుంది.

మామూలుగా రేవు కార్మికులు రైలు వ్యాగన్‌లనుంచి దింపి ఓడలకు యెత్తటానికి పట్టే వ్యవధిలో 15 వంతు కాలంలో ఈయంత్రాలు ఆపని చేయగలవు. సౌలభ్యంవల్ల లక్షల టన్నులకొలది ముడిఇనుమును ఇబ్బంది లేకుండా సమర్థంగా వెనువెంటనే ఓడలకు ఎత్తి జపాను పంపటానికి అవకాశం కలుగుతుంది.

సరుకును ఎత్తే ఈ యంత్రాలను బిగించటం ప్రారంభమైంది. వచ్చే జూన్‌లోగా ఈ పని పూర్తి అవుతుంది. ఇక్కడ ఏర్పాటు చేసే యంత్రాలలో వ్యాగన్‌లనుంచి సరుకును దొర్లించేయంత్రాలు [డంపర్లు] బెల్టు కన్వేయర్లు, నౌకకు సరుకును ఎత్తే యంత్రాలు, విద్యుత్‌షోవెల్ యంత్రాలు, రైల్ డైవింగ్ పరికరాలు ఉన్నవి. ఈ యంత్రాలను సరఫరా చేసిన అమెరికన్ కంపెనీ తరఫున వారి ఇండియన్ కాంట్రాక్టర్లు వీటిని ఇక్కడ కూర్చు చేస్తారు. ఇందుకు సంబంధించిన ఇంజనీరింగు పనులను అమెరికన్ సూపర్‌వైజర్ల సహాయంతో రేవు పని వారు చేస్తారు.

నర్సాపూర్‌కు రాత్రి డిలక్స్ సర్వీసు

10వ తేదీ నుండి ఆర్.టి.సి. ఏర్పాటు

హైదరాబాదు, నవం 8

రాష్ట్ర రోడ్ రవాణా సంస్థవారు హైదరాబాదు - నర్సాపూర్ల మధ్య నడుపుతున్న రాత్రి ఎక్స్‌ప్రెస్ బస్ సర్వీసును 10వ తేదీ నుండి డిలక్స్‌సర్వీసుగా మార్చబోతున్నారు. ఈ బస్సులో విజయవాడకు రు. 10.40, ఏలూరుకు రు. 12.80, నర్సాపూర్‌కు రు. 17 వసూలుచేస్తారు. హైదరాబాదులో 7-30 లకు బైలుదేరి ఈ బస్సు ఉదయము 7-45కు నర్సాపూర్ చేర్తుంది, అలాగే నర్సాపూర్‌లో సాయంత్రం 7 గంటలకు బైలుదేరి హైద్రాబాద్‌కు ఉదయం 7-15కు చేరుతుం[illegible]

త్వరలోనే ఆర్.టి.సి.వారు హైద్రాబాదు-గుంటూర్ల మధ్య మరో డిలక్స్ రాత్రిసర్వీసును ప్రవేశపెట్టబో[illegible]న్నారు. ఇందులో కూడా విజయవాడకు పార్సిల్లు చేరవేయబడుతాయి

కమల్: హైదరాబాద్
అజంతా: సికింద్రాబాద్
శ్రీనివాస్: వరంగల్



9వ విజయవంతమైన వారం!

గోకుల్ ప్రొడక్షన్స్:

శ్రీ తిరుపతమ్మ కథ

అమర్ - చిల్కలగూడ

ఆటలు: 2-30, 6-00, 9-30.

2వవారం: ప్రభాత్ - నిజామాబాద్

తదుపరి మార్పు: వెంకటలక్ష్మి-ఖమ్మంమెట్టు.

—పూర్ణా పిక్చర్స్ విడుదల.

పంచిన ప్రేమ

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30 గం॥

7 వ వారం

సాగర్ - హైదరాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30

రమేంద్ర ఆర్ట్స్ ప్రొడక్షన్స్

లక్షాధికారి

(తెలుగు సాంఘిక చిత్రం)

దర్శకత్వం: వి. మధుసూదనరావు

నిర్మాతలు: టి. కృష్ణమూర్తి, డి. వి. రెడ్డి

సంగీతం: చలపతిరావు

తారలు: ఎన్. టి. రామారావు, కృష్ణకుమారి, రేలంగి, రమణారెడ్డి, గుమ్మడి, నాగయ్య, గిరిజ, సూర్యకాంతం.

వాణి విడుదల.

అంజలి = సికింద్రాబాద్
బసంత్ = హైదరాబాద్

రాజ్యం పిక్చర్స్ —

నర్తనశాల

మహాభారతంలోని విరాటపర్వం

ప్రతిరోజు 3 ఆటలు: 2.30, 6-15, 9-30.

జంటనగర వాసులకు శుభవార్త

17-11 1963 వరకు

10 రోజులు మాత్రమే!

తారపడి అపూర్వావకాశాన్ని వినియోగించుకోండి.

కమల సర్కస్

మల్టీకలర్ స్పాట్ లైట్లతో నిరవధికంగా నిర్వహించబడును.



ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ - హైద్రాబాద్-ఆం.ప్ర.

ప్రతిరోజు 2 ఆటలు: 6-30, 9-00.

శనివారము 3 ఆటలు: 3-00, 6-30, 9-30

ఆదివారం 4 ఆటలు: ఉ॥ 10-00, 3-00, 6-30, 9-30

రేట్లు: బాక్స్‌సీట్: రు. 5-00, స్పెషల్ తరగతి: రు. 3-50
మొదటితరగతి: రు. 2-80, రెండవ తరగతి: రు. 1-50
గ్యాలరీ: 0-84 న. పై.

గమనిక:- సర్కస్ సికింద్రాబాద్‌కు మార్చబడదు.

కూపన్లు పొందిన విద్యార్థులకు ప్రత్యేక తగ్గింపు.

4 వ సంయుక్త వారం:

అత్యద్భుత సన్నివేశకల్పనలోను, కవ్వించి నవ్వించే హాస్యరసములోను అసమానమైన చిత్రం

విక్రం ప్రొడక్షన్స్ (మద్రాస్)

"ప్యార్ కియాతో డర్నా క్యా"



తా: షమ్మీకపూర్, బి. సరోజాదేవి, ప్రాణ్. సుఖాఖోటె, ఆగ. పృథ్వీరాజ్ కపూర్. ఓంప్రకాష్, హెలెన్, నజీర్ హుసేన్.

నిర్మాణం: మరియు దర్శకత్వం: బి. ఎస్. రంగా.

సంగీతం: రవి. పాటలు: షకీల్.

నౌరంగ్ - హైదరాబాద్, పర్‌కండిషన్డు

మనోహర్ - సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 3-15, 6-30, 9-30.

మరియు మోహన్ - బారంగాబాద్

విజయ- లాతూర్

—ప్రకాష్ పిక్చర్స్ విడుదల.

Edited Printed andPublishedby N.NarothamReddy M. A. for the Golkonda Publications Ltd. at Golkonda PrintingPress, Hyderabad A. P.